జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,

దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 12 సంచిక 98 విశాఖపట్నం బుధవారం 23 డిసెంబర్ 2020 8 పేజీలు వెల : 5.00




# సైద్ధాంతిక విభేదాలను పక్కన పెడదాం

### ప్రధాని మోడీ

**అలీగఢ్, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** నూతన భారత్ కోసం కలిసి పనిచేద్దామని ప్రధాని మోడీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతీ సమాజం లోనూ సైద్ధాంతిక విబేధాలు ఉంటాయని, అయితే దేశ లక్ష్యాల సాధన కోసం ఆ విబేధాలు పక్కన పెట్టాలని ఆయన అన్నారు. అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం (ఎఎంయు) శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మోడీ ప్రసంగించారు. రాజకీయాలు, అధికారం కన్నా సమాజం చాలా పెద్దదని అన్నారు. 'సమాజంలో రాజకీయాలది ఒక ముఖ్యమైన స్థానం.. అయితే ఇదే సమయంలో రాజకీయాలు, అధికారం కన్నా ఈ సమాజం ప్రధానమని గ్రహించాలి' అని అన్నారు. ఈ సందర్భంగా ఎఎంయు చరిత్రను కొనియాడారు. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ సంస్కఅతికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని ప్రశంసించారు. అలాగే కరోనా మహమ్మారిపై పోరులో విశ్వవిద్యాలయం అపూర్వమైన సహకారాన్ని అందించిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎఎంయును 'మిని భారత్'గా మోడీ వర్ణించారు. ఇక్కడ అరబిక్, సంస్కృత భాషలకు ప్రత్యేక విభాగాలు ఉండటాన్ని ప్రశంసించారు. ఎఎంయు శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక స్మారక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు.

## కొత్త రకం వైరస్‌పై అన్ని రాష్ట్రాలకు

# కేంద్రం కొత్త మార్గదర్శకాలు




**న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** ఇంతకాలం కరోనా వైరస్ కారణంగా విల విలలాడిన ప్రపంచా నికి మరో కొత్త వైరస్ వణుకుపుట్టిస్తోంది. బ్రిటన్ కేంద్రంగా కొత్త రకం కరోనా వైరస్ స్ట్రెయిన్ వ్యాధి దడపుట్టిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎపిడెమియోలాజికల్ నిఘా రెస్పాన్స్ కోసం ప్రామాణిక నిబంధనలు విడుదల చేసింది. కొత్త రకం కరోనా వైరస్ స్ట్రెయిన్ నేపథ్యంలోఅన్ని రాష్ట్రాలకు కేంద్రం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. బ్రిటన్ నుంచి వచ్చే విమానాలపై అంక్షలు విధించింది. అలాగే ఇప్పటి వరకు యూకే నుంచి ఇండియాకు వచ్చిన వారిని ట్రేస్ అవుట్ చేసే పనిలో పడింది. అంతేకాదు, అంతర్జాతీయ విమనాశ్రయాల్లో బ్రిటన్ నుంచి వచ్చిన వారికి ఆర్టీపిసిఆర్ పరీక్షలు నిర్వహించాని ఆదేశించింది. నవంబర్ 25 నుండి డిసెంబర్ 8 వరకు యుకే నుండి భారత్ కు వచ్చిన ప్రయాణికులను గుర్తించాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. అంతర్జాతీయ ప్రయాణికులు జిల్లా నిఘా అధికారులను సంప్రదించాలని కేంద్రం సూచింది. అలాగే, విదేశాల నుంచి రాష్ట్రానికి వచ్చిన వారి 14 రోజుల ట్రావెల్ హిసట్రీ తీసుకోవాలని

మిగతా 2లో..

## వైఎస్సార్ ప్రీప్రైమరీ స్కూళ్లుగా

# అంగన్‌వాడీలు

## మనబడి నాడు-నేడు, జగనన్న విద్యాకానుకపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష

**తాడేపల్లి, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** 'మనబడి నాడు-నేడు' కింద రెండో విడత పనులు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో 'మనబడి నాడు - నేడు, జగనన్న విద్యా కానుక'పై సమీక్ష నిర్వహించారు. రెండో విడతలో భాగంగా ప్రైమరీ పాఠశాలలు 9,476, అప్పర్ ప్రైమరీ స్కూళ్లు 822, రెసిడెన్షియల్ స్కూళ్లు సహా హైస్కూళ్లు 2,771, జూనియర్ కాలేజీలు 473, హాస్టళ్లు 1,668, డైట్ కాలేజీలు 17, ఎంఆర్‌సీఎస్ 672, భవిత కేంద్రాలు 446 చోట్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.



**టాయిలెట్ కేర్‌టేకర్:**

ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచేందుకు కేర్ టేకర్‌కు సగటున రూ.6 వేలు చెల్లిస్తుందన్నారు. టాయిలెట్లను శుభ్రపరిచే సామగ్రితో కలుపుకుని ఒక్కో స్కూలుకు రూ.6,250 నుంచి రూ.8 వేల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేశామన్నారు. పిల్లల సంఖ్యను అనుసరించి నలుగురు వరకు టాయిలెట్ల కేర్ టేకర్లు, వేయికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో నలుగురు కేర్ టేకర్లు టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు.


**అంగన్‌వాడీలు:**

అంగన్‌వాడీ కేంద్రాల్లో నాడు - నేడు కింద చేపట్టనున్న కార్యక్రమాలపైనా సీఎం సమీక్షించారు. మార్చి 2021లో మొదటి దశ పనులు మొదలుపెట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. రెండున్నరేళ్లలో మొత్తం పనులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మొదటి విడతలో 6,407 కొత్త అంగన్‌వాడీల నిర్మాణం, 4,171 అంగన్‌వాడీల్లో అభివృద్ధి పనులు, మొత్తం 27,438 కొత్త అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, 16,681 చోట్ల అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపడుతున్నదన్నారు. మొత్తంగా సుమారు రూ.5 వేల కోట్లకుపైగా

మిగతా 2లో..

## ఏపీ కొత్త సీఎస్‌గా ఆదిత్యానాథ్ దాస్

### 31న బాధ్యతల స్వీకారం



**అమరావతి, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగా ఆదిత్యనాథ్ దాస్ నియమితులయ్యారు. ఈనెల 31న సీఎస్‌గా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని పదవీ కాలం ఈనెల 31తో ముగియనున్న నేపథ్యంలో ఆమె స్థానంలో ఆదిత్యానాథ్ దాస్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. పదవీకాలం పూర్తి అనంతరం ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ అడ్వైజర్‌గా నీలం సాహ్ని విధులు నిర్వర్తించనున్నారు. ప్రధాన కార్యదర్శితో పాటు మరికొన్ని స్థానాల్లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ కార్యదర్శిగా శ్యామలరావు, పురపాలకశాఖ కార్యదర్శిగా వై. శ్రీలక్ష్మి, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శిగా కె.సునీతను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం ముఖ్యమం త్రి కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది.

## బ్రిటన్ ఎంపీలకు లేఖలు రాస్తాం: రైతు సంఘాలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** రైతుల్ని చర్చలకు ఆహ్వానిస్తూ కేంద్రం రాసిన లేఖపై బుధవారం నిర్ణయం తీసుకుంటామని రైతు సంఘాలు వెల్లడించాయి. ఈ మేరకు రైతు సంఘాలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపాయి. చర్చలకు

మిగతా 2లో..



## పోలవరం నిర్వాసితుల కాలనీ నిర్మాణ పనుల ఆలస్యంపై

# ప్రాజెక్ట్ సీఈవో అసంతృప్తి

### పనుల్లో వేగం పెంచాలని ఆదేశాలు



**పోలవరం, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** పోలవరం నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయని ప్రాజెక్ట్ అథారిటీ సీఈవో చంద్రశేఖర్ అయ్యర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఆయన పర్యటించారు. బుట్టాయ గూడెం, జీలుగుమిల్లి మండలాల్లో పోలవరం నిర్వాసితుల పునరావాస కాలనీ నిర్మాణాలను పరిశీలించారు. పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం వద్ద నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్ట్‌ను పోలవరం ప్రాజెక్టు అథారిటీ సీఈవో చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల బృందం పరిశీలించారు. ప్రాజెక్ట్ నిర్మాణ పనులు ప్లాన్ ఏ, ప్లాన్ బి ప్రకారం జరుగుతున్నాయన్నారు. ఏప్రిల్ 2022 నాటికి పనులు పూర్తవుతాయని చంద్రశేఖర్ అయ్యర్ వెల్లడించారు. వచ్చే ఏడాది జూన్ నాటికి కాపర్ డ్యామ్ నిర్మా ణం కంప్లీట్ అవుతుందన్నారు. ప్రా జెక్ట్ పూర్తయ్యేలోపు బాధితులను పునరావాస కాలనీలకు తరలిస్తామని చెప్పారు.


మాస్టర్ కీ TV

(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?

మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?

పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?

మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో

టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

## బ్రిటన్ ఎంపీలకు లేఖలు రాస్తాం: రైతు సంఘాలు

(మొదటిపేజీ తరువాయి)

ఆహ్వానిస్తూ కేంద్రం రాసిన లేఖపై వెళ్లాలా వద్దా అనే అంశంపై బుధవారం నిర్ణయం తీసుకుంటాం. కేంద్రం రాసిన లేఖలో కొత్త అంశాలేవీ లేవు. ఇకముందు ఆందోళనలు మరింత ఉద్ధృతం చేయాలని నిర్ణయించాం. జనవరి 26న భారత్‌కు బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ వస్తున్న నేపథ్యంలో.. ఆయనను రావద్దని బ్రిటన్ ఎంపీలకు లేఖలు రాయాలని నిర్ణయించాం. రైతుల డిమాండ్లను కేంద్రం ఒప్పుకునే వరకు భారత్ పర్యటనకు రావొద్దని లేఖ పంపుతాం' అని రైతు సంఘాలనేతలు హెచ్చరించారు. 'కేంద్రం నూతనంగా తీసుకువచ్చిన మూడు సాగు చట్టాలను వెనక్కి తీసుకునే వరకు పోరు ఆగదు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా రైతులు దిల్లీకి వచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. కేంద్రం తక్షణమే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించి చట్టాలను వెనక్కి తీసుకోవాలి' అని రైతు సంఘాలు డిమాండు చేశాయి. కాగా కేంద్ర వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దిల్లీ సరిహద్దుల్లో రైతులు 26 రోజులుగా ఆందోళనలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే.

## కొత్త రకం వైరస్‌పై అన్ని రాష్ట్రాలకు కేంద్రం కొత్త మార్గదర్శకాలు

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర రాష్ట్రాలను కోరింది. అవసరమైతే కరోనా పరీక్షలు చేయించుకోవాలని.. కరోనా నెగిటివ్ వచ్చినా, కొన్ని రోజులు పాటు ఐసోలేషన్ లో ఉండాలని తెలిపింది. ఇక, పాజిటివ్ వచ్చిన ప్రయాణికుల శాంపిల్స్ ఎన్ఐవీ పుణెకు పంపాలని రాష్ట్రాలకు ఆదేశించింది. ఈ మేరకు కేంద్రం కొత్తగా విడుదల చేసిన గైడ్ లైన్ లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## నేటి నుంచి డిఎడ్ పరీక్షలు



**అమరావతి, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** డిఎడ్ 2018-20 బ్యాచ్ విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 30 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులు నేరుగా జిల్లా, కళాశాల, విద్యార్థి పేరు, స్ట్రీమ్‌ను ఎంటర్ చేసి వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్లు పొందవచ్చు. సంబంధిత కళాశాలల ప్రిన్సిపల్స్ నుంచి ధ్రువీకరణ సంతకం హాల్ టికెట్లపై చేయించుకోవాలి. విద్యార్థులు తప్పనిసరిగా మాస్క్ ధరించి శానిటైజర్‌తో సహా పరీక్షలకు హాజరుకావాలి.

## కొత్త కరోనా: ఏపీ సర్కార్ అప్రమత్తం

**అమరావతి, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** బ్రిటన్‌లో బయటపడ్డ కరోనా కొత్త రకం వైరస్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. కేంద్రం సూచనల మేరకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. విదేశీ ప్రయాణికులకు ఆర్టీపీసీఆర్ పరీక్ష తప్పనిసరి అని వైద్యారోగ్య శాఖ పేర్కొంది. పాజిటివ్ పేషెంట్లను కోవిడ్ ఆస్పత్రికి తరలించాలని సూచించింది. నెగిటివ్ వచ్చిన వారిని 14 రోజులు హోం క్వారంటైన్‌లో ఉంచాలని, ఎయిర్‌పోర్టుల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు వైద్యారోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసింది. విదేశాల నుంచి ఇప్పటికే రాష్ట్రానికి వచ్చిన వారి వివరాల సేకరణ పనిలో అధికారులు ఉన్నారు.

## సోషలిస్టులకు బిజెపి వ్యతిరేకం : ఉండవల్లి అరుణ్‌కుమార్



**రాజమండ్రి, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** సోషలిస్టులకు బిజెపి వ్యతిరేకమని, బిజెపిలో చేరాలనుకునే వారు వాస్తవం తెలుసుకోవాలని మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. బిజెపి అన్ని పార్టీల లాంటిది కాదని, ఆ పార్టీకి ఒక ఐడియాలజీ ఉందన్నారు. ఢిల్లీలో జరిగే గొడవ క్యాపిటలిస్టులకు, సోషలిస్టులకు అని ఆయన విశ్లేషించారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి, అద్వానీ వంటి నేతలకు ఆర్ఎస్ఎస్ ఎలా చెక్ పెట్టిందో గ్రహించాలన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పై వ్యాఖ్యలు చేశారు. అలాగే ప్రాజెక్టు విషయంలో అలసత్వం వద్దని, కేంద్రంతో రాజీపడొద్దని రాష్ట్రప్రభుత్వానికి సూచించారు. డీపీఆర్ ప్రకారం పూర్తి స్థాయిలో పోలవరం ప్రాజెక్టును కట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని అన్నారు. అలాగే పునరావాస ప్యాకేజీ నిధులపై రాజీపడితే రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసినవారవుతారని అన్నారు. ఒకసారి నీళ్లు వస్తే ఎత్తు పెంచారా? లేదా? అని ఎవరూ పట్టించుకోరని, ఆ నీళ్లు అయిపోతే జనం రోడ్లమీదకు వస్తారని అన్నారు. అప్పటికి జరగాల్సింది జరిగిపోతుందన్నారు. పోలవరంపై పోరాడల్సిందేనన్నారు.

# వైఎస్సార్ ప్రీప్రైమరీ స్కూళ్లుగా అంగన్‌వాడీలు

(మొదటిపేజీ తరువాయి)

ఖర్చు అవుతుందని అంచనా వేశామన్నారు.

**వైఎస్సార్ ప్రీప్రైమరీలు:**
వైఎస్సార్ ప్రీప్రైమరీ స్కూళ్లగా అంగన్‌వాడీలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం రూపొందించిన పుస్తకాలను సీఎంకు మంత్రి, అధికారులు చూపించారు. పుస్తకాల నాణ్యత బాగుండాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. పిల్లలకు జిజ్ఞాస పెంచేలా, బోధన కోసం ప్రత్యేక వీడియోలు రూపొందించాలని అధికారులు వివరించారు.

**జగనన్న విద్యాకానుక:**
వచ్చే ఏడాది ఇవ్వాల్సిన విద్యాకానుక పైనా సీఎం సమీక్షించారు. స్కూళ్లు తిరిగి ప్రారంభమయ్యే రోజునే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. స్కూలు యూనిఫారమ్స్ సహా దేంట్లోనూ నాణ్యత తగ్గకుండా చూడాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ఏడో తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఇంగ్లిషు మీడియం తరగతులు ప్రారంభిస్తామన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత, సీఎస్ నీలం సాహ్ని, పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, పాఠశాల విద్య కమిషనర్ వాడ్రేవు చిన వీరభద్రు డు, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ గిరిజా శంకర్, మహిళా శిశు సంక్షేమ ముఖ్య కార్యదర్శి ఏఆర్ అనురాధ, గృహ నిర్మాణ శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కృతికా శుక్లా, సర్వ శిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెట్రిసెల్విలతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వాయుకాలుష్యంతో 17 లక్షల మంది మృత్యువాత



**న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (ప్రజా పాలన) :** వాయు కాలుష్యం వల్ల 2019 సంవత్సరంలో 17 లక్షల మంది ప్రజలు మృత్యువాతపడ్డారని ఇంటర్ డిసిప్లినరీ జర్నల్ లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ నివేదిక తెలిపింది. నివాసాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఏర్పడే వాయు కాలుష్యం కారణంగా ఏర్పడే ఆరోగ్యం, ఆర్థిక ప్రభావాలను ఇండియా స్టేట్ లెవల్ డిసీజ్ బర్డెన్ ఇనిషియేటివ్ సర్వే చేసింది. దేశవ్యాప్తంగా నమోదైన మరణాల్లో 18 శాతం వాయు కాలుష్యంతోనే ఉన్నట్లు ఈ ఏడాది డిసెంబర్ 21న విడుదల చేసిన నివేదికలో తెలిపింది. అయితే గృహాల్లో ఉండే వాయు కాలుష్యం వల్ల గత రెండు దశాబ్దాలలో (1990-2019) 64 శాతం తక్కువ మరణాలకు కారణమైందని తెలిపింది. బహిరంగ వాయు కాలుష్యం అధికంగా పెరగడంతో పాటు ఎక్కువ మంది మరణిస్తున్నారు. 'బహిరంగ వాయు కాలుష్యంతో మరణాల రేటు ఈ కాలంలో 115 శాతం పెరిగిందని ఈ అధ్యయనం పేర్కొంది. ఈ వాయు కాలుష్యం వల్ల ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తుందని, స్థానిక, జాతీయ స్థాయిలో ప్రభుత్వాలు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడం చాలా అవసరం' అని వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్ డైరెక్టర్ క్రిస్టోఫర్ ముర్రే అన్నారు. వాయు కాలుష్యం వల్ల అనారోగ్యం, అకాల మరణాలతో జిడిపి వృద్ధి రేటు 1.4 శాతం పడిపోయిందని అన్నారు. ఇది ఆర్థికంగా చూస్తే.. 2,60,000 కోట్లకు సమానం అంటే 2020-21 కేంద్ర బడ్జెట్‌ల్ ఆరోగ్య సంరక్షణ కోసం కేటాయించిన దానికంటే నాలుగు రెట్లు ఎక్కువ.

## విశాఖలో తుపాకుల అమ్మకాల కలకలం..



**విశాఖ, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** ఢిల్లీ గ్యాంగ్‌స్టర్ అభిషేక్ భరద్వాజ్‌ను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. అలాగే జిల్లాలో ఇటీవల తుపాకుల అమ్మకాలు జరిగినట్లు గుర్తించిన పోలీసులు ఉత్తరాఖండ్, హరియాణా రాష్ట్రాలకు చెందిన సమ్రాట్ దాలి, బంటీ చాట్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం ఎలా వెలుగులోకి వచ్చిందంటే.. గతనెల 27న విశాఖజిల్లా అనకాపల్లిలో లోకానథం అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి ఇంట్లో రెండు తుపాకులు, 18 రౌండ్ల బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులకు పై విషయాలు వెలుగులోకి వచ్చాయి. అలాగే లోకనాథానికి ఢిల్లీకి చెందిన భరద్వాజ్ తుపాకులు సరఫరా చేస్తున్నట్లు తేలింది.

ఇతడు బీహార్ నుండి తుపాకులు తీసుకొచ్చి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే గాజువాక న్యూపోర్ట్ కాలనీకి చెందిన చుక్కా బాలగంగాధర్(రాజుభారు) వీళ్ల వద్ద తుపాకీ కొని మల్కాపూర్‌లోని ఓ వ్యాపారిని రూ. 6లక్షలు ఇవ్వాలని బెదిరించినట్లు కూడా విచారణలో వెల్లడైంది. తాజాగా ఈ ముఠాకు చెందిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.

## బుచ్చయ్యపేట లో ఇళ్ల పట్టాల పంపిణీ ఏర్పాట్లు



**విశాఖ, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** బుచ్చయ్యపేట మండలంలో ఇళ్ల పట్టాల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తహసీల్దార్ ఎస్ఏ.మహేశ్వర రావు స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. మంగళవారం తహసీల్దార్ మహేశ్వరరావు స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 25 నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు నాలుగు విడతల్లో 1425 మందికి ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతులమీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ నెల 25 న బుచ్చయ్య పేటలో, 28 న వడ్డాదిలో, 30 న రాజాంలో, వచ్చే నెల 4 న తురకలపూడిలో ఆయా గ్రామాల సమీప ప్రాంతాల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. గ్రామాల వారీగా మంజూరైన పట్టాల వివరాలు వెల్లడించారు. బుచ్చయ్య పేట 101, కందిపూడి 53, పోలేపల్లి 39, దిబ్బిడి 64, చిన్నప్పన్నపాలెం 44, పి.భీమవరం 4, అయితంపూడి 28, కొండ పాలెం 42, కేపి అగ్రహారం 52, కొండెంపూడి 13, వడ్డాది 250, విజయరామరాజు పేట 2, ఎల్ బి పి అగ్రహారం 24, లోపూడి 55, ఎల్ సింగవరం 2, పిడి పాలెం 21, గంటి కొర్లం 4, కొమ్మలపూడి 20, రాజామ్ 90, నీలకంటాపురం 21, తైపురం 40, ఆర్ శివరాంపురం 19, ఆర్ భీమవరం 27, చిన్న భీమవరం 3, మల్లాం 33, పెదమదిన 54, తురకలపూడి 40, కరక 9, చిట్టియ్య పాలెం 44, చినమదిన 12, చింతపాక 59, పిపి అగ్రహారం 30, పెదపూడి 72, గున్నెంపూడి 54 పట్టాలు మంజూరైనట్లు తహసీల్దార్ స్పష్టం చేశారు. వచ్చే నెల 1 వ తేదీ నుండి భట్లోవలో భూములు రీసర్వే ప్రారంభిస్తామన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీకి అందరూ సహకరించాలని కోరారు.

## అన్యాక్రాంత స్థలాలలో ఉన్న షెడ్ల తొలగింపు



**విశాఖ, డిసెంబర్ 22 (ప్రజాపా లన) :** విశాఖలో అన్యాక్రాంతమైన స్థలాలలో ఉన్న షెడ్లను అధికారులు మంగళవారం తొలగించారు. విశాఖ ముడసర్లోవ సెంట్రల్ జైల్ కు ఎదురుగా ఉన్న సర్వే నెం 26 లోని సుమారు 270 ఎకరాలలో, 15 ఎకరాలలో ఉన్న షెడ్లను జివిఎంసి సిబ్బంది, రెవిన్యూ అధికారులు, పోలీసులు, ఇతర అధికారులు కలిసి అన్యాక్రాంతమైన స్థలాలలో ఉన్న షెడ్లను తొలగించారు. మరింత భూమి ఆక్రమణలో ఉన్నట్లు గుర్తించామని వాటిని కూడా స్వాధీనం చేసుకుంటామని జివిఎంసి అధికారులు తెలిపారు.

## భారతదేశంలో కొత్త రకం కరోనా వైరస్ కనుగొనబడలేదు: నిపుణులు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** కరోనా వైరస్, కొత్త వేరియంట్ బ్రిటన్లో వ్యాప్తి చెందడంతో భారతదేశంతో సహా నలభై దేశాలు బ్రిటిష్ విమానయాన సంస్థలను సస్పెండ్ చేశాయి. బ్రిటీష్ విమానయాన సంస్థలు రద్దు కావడానికి ముందు జాగ్రత్త చూపుతూ భారతదేశంలో కొత్త కరోనా వైరస్ వ్యాప్తి చెందే సంకేతాలు లేవని ప్రభుత్వ సీనియర్ అధికారులు పేర్కొన్నారు. ఈ కొత్త రకం కరోనా వైరస్ నమూనా 70% ఎక్కువ ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫెడరల్ హెల్త్ సెక్రటరీ రాజేష్ భూషణ్ మాట్లాడుతూ "ఇది ముందు జాగ్రత్త చర్య. భారతదేశంలో ఈ కొత్త రకం కరోనా వైరస్ యొక్క జాడ లేదు, "అని ఆయన అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌లో ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ సమీరన్ పాండా మాట్లాడుతూ..జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షను నిర్వహిస్తున్న భారతీయ పరీక్షలోని ఏ నమూనాలలోనూ దేశవ్యాప్తంగా కొత్త రకం కరోనా యొక్క జాడలు లేవు. "అన్నారు. వైరస్ లో ఏ మార్పులు జరిగాయో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. జన్యు శ్రేణిని జీనోమ్ సీక్వెన్సింగ్ అని కూడా పిలుస్తారు అని డాక్టర్ పాండా చెప్పారు. ఇప్పటివరకు చిన్న మార్పులు తప్ప పెద్ద మార్పులు జరగలేదని ఆయన అన్నారు. బ్రిటన్‌లో కనుగొనబడిన మ్యుటేటెడ్ వైరస్ యొక్క స్వభావం ఇక్కడ కనుగొనబడలేదని ఆయన అన్నారు. కొత్త రకం కరోనా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుంది కాబట్టి దీనిని ప్రమాదకరంగా పరిగణించరాదని నిపుణులు అంటున్నారు.

## పాడెపై మోసుకెళ్తున్న వ్యక్తి లేచి కూర్చున్నాడు



**మదనపల్లె(చిత్తూరు), డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** చనిపోయాడనుకుని.. పాడెపై మోసుకెళ్తున్న ఓ వ్యక్తి లేచి కూర్చున్న సంఘటన మదనపల్లె మండలంలో సోమవారం చోటుచేసుకుంది. వీఆర్వో కథనం..ప్రకారం గుర్తుతెలియని ఓ వ్యక్తి మండలంలోని కట్టుబావి గ్రామంలో చెట్టు కింద రెండు రోజులుగా అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. ఈ విషయాన్ని గ్రామస్తులు గ్రామకార్యదర్శి మనోహర్, వీఆర్వో నాగరాజుకు తెలిపారు. వీరు అక్కడికి చేరుకుని చనిపోయాడని భావించారు. ఇంకేముంది.. ఊరికి సమీపంలో గుంతను తవ్వించి, పాడెపై మోసుకెళ్తున్నారు. ఇంతలో హఠాత్తుగా ఒక్కసారిగా పాడెపై ఉన్న వ్యక్తి లేచి కూర్చున్నాడు. దీంతో అవాక్కయిన స్థానికులు చికిత్స నిమిత్తం 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందించారు. అయితే.. ఆ వ్యక్తి వివరాలు ఇంకా తెలియలేదు.

## సర్వదర్శనం ముందుగా కేటాయింపు.. అలిపిరి వద్ద భక్తుల బైఠాయింపు..



**తిరుపతి, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** తిరుమల వెంకటేశ్వరుడి దర్శనానికి వచ్చిన భక్తులు మంగళవారం ఉదయం అలిపిరి వద్ద బైఠాయించి నిరసన చేపట్టారు. తిరుమల సర్వ దర్శనానికి సంబంధించిన టోకెన్లను ఈ నెల 31 వ తేదీ వరకు 20 వ తేదీకి ముందుగానే కేటాయించారు. ముందుగానే టోకెన్లు కేటాయించడంతో దూర ప్రాంతాల నుండి భక్తులు తిరుమల దర్శనానికి వచ్చారు. సర్వ దర్శనం ముందుగానే కేటాయించారని, తాము దూర ప్రాంతాల నుండి వచ్చామని తమను దర్శనానికి పంపాలని భక్తులు కోరారు. అందుకు అనుమతి లేకపోవడంతో అలిపిరి వద్ద రోడ్డుపై బైఠాయించి భక్తులంతా నిరసన తెలిపారు. ఆందోళన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. భక్తులతో మాట్లాడి వారిని తిరిగి వారి ఇళ్లకు పంపడంతో ఆందోళన ముగిసింది.

# జనసైనికులకు అండగా క్రియాశీలక సభ్యత్వం : రేఖగౌడ్





**గోనెగండ్ల, ప్రజాపాలన న్యూస్ :** జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును ప్రతి కార్యకర్త తీసుకోవాలని పార్టీ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని జనసేనపార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ తెలిపారు. గోనెగండ్ల మండలంలోని అల్వాల గ్రామంలో మంగళవారం రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా రేఖగౌడ్ మాట్లాడుతూ ప్రతి జనసైనికుని కుటుంబానికి నష్టం జరిగిన కష్ట కాలంలో అండగా నిలిచేందుకు సభ్యత్వం ఎంతో ఉపయోగపడుతుం దని అన్నారు, సభ్యత్వం చేయించుకున్న ప్రతి కార్యకర్తకు 50 వేలు ప్రమాద భీమా 5 లక్షల ఇన్సూరెన్సు పార్టీ కల్పిస్తుందని ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసం కృషిచేస్తున్న ఏకైక పార్టీ జనసేన అని అన్నారు, సభ్యత్వాల నమోదు ప్రక్రియ ముగుస్తున్నందున సభ్యత్వాలు తీసుకొని వివిధ గ్రామాల ముఖ్య కార్యకర్తలు ముందుకు రావాలని తెలిపారు, పార్టీల అభివృద్ధి గురించి మాత్రమే ఆలోచించే ఈరోజుల్లో భిన్నంగా మిగిలిన పార్టీలు ఆలోచింపచేసేలా కార్యకర్తలు వారి కుటుంబాల క్షేమం కోరుతూ ప్రతి క్రియాశీలక కార్యకర్తలకు ఇన్సూరెన్సు అవకాశం కల్పిస్తూన్న ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అది జనసేనపార్టీ మాత్రమే అని ప్రతి కార్యకర్త గర్వాంగ చెప్పగలరని అన్నారు,ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ప్రశ్నిస్తూనే ప్రజా సమస్యల సాధనకై సైనికుల్లా ఉద్యమించేందుకు గ్రామాలలో ఉన్న అభిమానులు కార్యకర్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ మీడియా ఇంచార్జి గానిగ బాషా, మండల ప్రధాన కార్యదర్శి రామంజి నేయులు, ఖాసీం, భాస్కర్,జనార్దన్, అల్వాల గ్రామ కార్యకర్తలు షేట్ రషీద్ వీరన్న నాగరాజు మహమ్మద్,ఎస్పీ, శ్రీనివాసులు, నరసింహులు, ప్రతాప్, పాల్గొన్నారు.

# జనసేవ సద్భావన పురస్కార్ అవార్డు అందుకున్న సామాజిక సేవా రత్న సదా నరసింహ




**హైదరాబాద్, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :** న్యూ ఢిల్లీ ది పార్క్ హెూటల్ వద్ద డాక్టర్ ఆర్ఎస్ అహల్వాత్ (ఫౌండర్, భారత్ వికాస్ పరిషత్), డాక్టర్ వివేక్ దీక్షిత్ ( సీనియర్ సైంటిస్ట్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్), డాక్టర్ ఆచార్య మహా ప్రభ కిరణ్ (ఛైర్ పర్సన్, యునైటెడ్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్), డాక్టర్ నరేంద్ర జైన్( ప్రెసిడెంట్, భారత్ వికాస్ పరిషత్) ఆధ్వర్యంలో జనసేవ సద్భావన పురస్కార్ అవార్డును సామాజిక సేవా రత్న సదా నరసింహ కి ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. సదా నరసింహ కూకట్పల్లి నియోజకవర్గం హైదర్నగర్ డివిజన్ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు తీసుకుని, సమర్ధవంతంగా నిరుపేద ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందిస్తున్నారు. గత 30 సంవత్సరాల నుండి తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో హెల్త్ క్యాంపులు, సామాజిక సేవ నిర్వహిస్తున్నారు. సదా నరసింహ 73 సంవత్సరాల వయసు ఉన్నాకూడా కరోనా వైరస్ విజృంభిస్తున్న సమయంలో పేద ప్రజలకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదర్ నగర్ డివిజన్ తరపున జనసేవ సద్భావన పురస్కార్ అవార్డు పొందడం మనసుకు చాలా సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.

# రైతుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి


## :మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ



**చల్లపల్లి -(ప్రజాపాలన):** నివర్ తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులు అప్పుల బాధలు, మానసిక ఒత్తిళ్లకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రైతుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాజీ ఎంపీ తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు కొనకళ్ల నారాయణ డిమాండ్ చేశారు. చల్లపల్లి మండలం చింతలమడ గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు సూదాని సాంబశివరావు కుటుంబాన్ని మంగళవారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ కొనకళ్ల నారాయణ, వారి కుటుంబాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనకళ్ల నారాయణ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వలేకపోయిందనీ విమర్శించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులకు అండగా నిలబడాలని కోరారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలనీ నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు గత ప్రభుత్వంలో రైతుల దగ్గర నుండి ఎందుకూ పనికిరాని ధాన్యాన్ని నారా చంద్రబాబు మద్దతు ధరకు కొనుగోలు చేసిన రైతులకు అండగా నిలబడ్డారు అని విషయాన్ని గుర్తు చేశారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటికే నలుగురు కౌలు రైతులు ఆత్మహత్య చేసుకోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో విపత్తులను ఎదుర్కొన్న దివిసీమ ప్రజలు మనోధైర్యాన్ని కోల్పోలేదనీ కానీ నేడు తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టానికి రైతులు దైన్య స్థితికి చేరారని బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి గానీ మంత్రులు కానీ ఉన్నతాధికారులు కానీ రాకపోవడం పట్ల మండలి విచారం వ్యక్తం చేశారు. రైతులు ఆత్మధైర్యం కోల్పోవద్దనీ రైతుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ తెలుగుదేశం పార్టీ తరపున పోరాడతామనీ మీ వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మోర్ల రాంబాబు, కొల్లూరి వెంకటేశ్వర రావు, యానం చిట్టిబాబు,పరిసే మౌళి,గొరిపర్తి సుబ్బారావు,తాతా ప్రదీప్,చంద్ర వెంకటేశ్వరరావు, షేక్ నబీ ఘోరి,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కరిజమే మాలలకు మార్గదర్శకం

## నవ్యాంధ్రప్రదేశ్ మాలమహానాడు కన్వీనర్ కొర్రపాటిసురేష్



**గుంటూరు, ప్రజపాలన:** దివంగత మాల నాయకులు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన స్వర్గీయపీవీ రావు మాజీ ఎంపీ దళిత టైగర్ సామాన్య స్థాయి నుంచి అంబేద్కర్ స్ఫూర్తితో పార్లమెంటులో అడుగుపెట్టి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన గుడిసెల వెంకటస్వామి గార్ల వర్ధంతి సంధర్భంగా పెదకాకాని లూథర్ గిరి కాలనీలో మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ కొర్రపాటిసురేష్ పూలమాలతో వారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో బియమ్ పి రాష్ట్ర అధ్యక్షులు బూరగ రత్నం,దళిత నాయకులు లింగంగుంట రామకృష్ణ,సంకూరు కోటేశ్వరరావు,బేతం మనోజ్,జెట్టి నాని,సంసోను, మాలమహానాడు అంబేద్కర్ యూత్ నాయకులు మరియు మహిళా విభాగం నాయకులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

# వృద్ధులకు, చిన్నారులకు భోజనాలు పంపిణీ

**రాజుపాలెం, ప్రజా పాలన :** రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండెపూడి పురుషోత్తం పుట్టినరోజు సందర్భంగా రాజుపాలెం మండలం కొండమోడు గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వృద్ధుల అనాధ పిల్లల ఆశ్రమంలో కేక్ కట్ చేసి వృద్దులకు చిన్నారులకు బోజనాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా జెఏసి జిల్లా చైర్మన్ ఈమని శ్రీనివా సరావు పాల్గొని కేక్ కట్ చేసి చిన్నా రులకు వృద్ధులకు పంపిణీ చేశారు. అధికార ప్రతినిధి కుమ్మరి దస్తగిరి. కోటపాటి శ్రీనివాస్. చీరలదిన్నె బుల్లెబ్బాయి. కోటపాటి అంకమ్మ రావు. బెజ్జంకి లక్ష్మీ నరసింహ. చావలకొండ. గొట్టం వెంకటేష్, ఆశ్రమ కమిటీ చైర్మన్ గరిగిపాటి శంకర్రావు పాల్గొని పంపిణీ చేశారు.

# దళితుల ఐక్యత కోసం పోరాడిన పోరాటయోధుడు పివి రావు

## మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోదా జాన్పాల్




**నరసరావుపేట, ప్రజాపాలన :** స్థానిక మాల మహానాడు కార్యాలయంలో స్వర్గీయ పివి రావు 15 వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోదా జాన్ పాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా ముందుగా పీవీ రావు చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం గోదా జాన్ పాల్ మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా అమలాపురం మండలం దేవగుప్తం గ్రామానికి చెంది అతి సాధారణమైన పేద కుటుంబంలో జన్మించిన పివి రావు కష్టపడి చదివి పాస్ అయిన ఆయన మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దళితులను విభజించే కుట్ర చంద్రబాబు ప్రభుత్వం లో జరుగుతుందని తెలిసి తన ఉద్యోగానికి రాజీనామా చేసి 1997లో మాల మహానాడు స్థాపిం చి వర్గీకరణ వ్యతిరేక పోరాటాన్ని నడిపి వర్గీకరణ జరిగిన అంశాన్ని 2004లో కొట్టి వేసిన ఘనత పివి రావు గారిదని ఏ రాజకీయ పార్టీ అయినా ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దళితులను విడగొట్టి పనిని ప్రథమంగా పెడుతున్నాయని కావున దళితులంతా ఏకమై రాజ్యాధికారం కోసం ప్రయాణం చేసి ప్రతి మాలపల్లె లో పివి రావు వర్ధంతి, జయంతి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి. రాయపూడి కోటి స్వామి., సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి, గోదా. బాల, చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు. సాతులూరి. బసవయ్య, .ప్రసాద్, నీలాంబరం, వెంకట్, చెల్లి. మణికుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలును వేగవంతం చేయాలి

## వైఎస్ఆర్ బీమా, జగనన్న తోడు అమల్లో చురుకైన పాత్ర వహించాలి



**విజయవాడ, ప్రజాపాలన:** జిల్లాలో వైఎస్ఆర్ బీమాకు సంబంధించి ఇంతవరకు 8,72,533 మంది వివరాలు బ్యాంకులకు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ.యండి. ఇంతియాజ్ చెప్పారు. స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం డిఆర్డిఏ, మెప్మా , యుసిడి పిడిలు , ఎల్ డియం తదితరులతో వైఎస్ఆర్ బీమా, జగనన్న తోడు, వైఎస్ఆర్ చేయూత తదితర పథకాల ప్రగతితీరుపై కలెక్టర్ ఇంతియాజ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 12,56,415 రైస్ కార్డులకు గాను ఇంతవరకు 10,33,642 కార్డుల సర్వే పూర్తయిందన్నారు. ఇంతవరకు 8,72,533 కార్డులకు సంబంధించి బ్యాంకులకు వైఎస్ఆర్ బీమాకోసం వివరాలు అందించడం జరిగిందన్నారు. మరో 44, 344 సంబంధించి పనిచేయని ఖాతాలు గుర్తించడం జరిగిందన్నారు. ఇంకా 1,39,950 సరైన ఖాతాలుగా గుర్తించడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ బీమాకు సంబంధించి డేటా పొందుపరిచేందుకు ఇతర విషయాలకు అవసరమైతే సంబంధిత శాఖల సిబ్బందిని బ్యాంకర్లకు సహాకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు . వైఎస్ఆర్ బీమాకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే డిఆర్డీఏ , మెప్మా , యుసిడి పిడిలకు తెలియజేయలన్నారు. జగనన్న తోడు , వైఎస్ఆర్ చేయూత పథకాలు అర్హతగల ప్రతి లబ్దిదారులకు అందాలన్నారు . చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే లబ్దిదారులకు నిర్దేశించిన జగనన్న తోడు పథకం సంబంధించి లబ్దిదారులకు వేగవంతంగా సంబంధిత రుణాలు అందేలా చూడాలన్నారు . జిల్లాలో ఇంతవరకు ఈ పథకం కింద 35462 మంది లబ్ధిదారులకు బ్యాంకుల అమోదం తెలపగా వాటిలో రూరల్ ప్రాంతంలో 25064, అర్బన్ ప్రాంతంలో 10398 మంది ఉన్నారన్నారు. ఇంతవరకు సుమారు 10 వేల మందికి జగనన్నతోడు రుణాలు అందించారని మిగిలినవి త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ (సంక్షేమం) కె.మోహన్ కుమార్, డిఆర్ డీఏ పిడి శ్రీనివాసరావు, మెప్మా పిడి ప్రకాశరావు, యుసిడి పిడి అరుణ పలువురు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు .

అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం

Ambedkar Rajaneethi Movement (ARM)

www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు

1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
 ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
 సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం

అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.

జై భీం, జై ఫూలే, జై బహుజన

సెంట్రల్ వర్కింగ్ కమిటీ

అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

# ప్రజాపాలన

## సంపాదకీయం

బుధవారం 23 డిసెంబరు 2020

# ప్రజల మద్దతు పొందిన ఉద్యమం

ఈ చట్టాలను రద్దు చేయాలన్న రైతుల ప్రధాన డిమాండ్‌ను ఒప్పుకునేందుకు ప్రభుత్వం తిరస్కరిస్తోంది. చట్టాలను, హెచ్చరికలను లెక్కచేయని అహంభావ మిది. భారతదేశం లోని శ్రామిక శక్తిలో సుమారు 50 శాతం వ్యవసాయం మీద ఆధారపడుతుంది. మూడింట, రెండొంతుల జనాభా (70 శాతం గ్రామీణ ప్రజలు) ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ ఆదాయాలపై ఆధారపడుతుంది. నిరసన చేస్తున్న రైతుల దృఢ నిశ్చయం, విశాల ప్రాతిపదికన వారికి లభిస్తున్న ప్రజల మద్దతు... ఈ సారి ఈ రైతు ఉద్యమం చాలా భిన్నమైనదని చెప్తున్నాయి.

రెండు వారాల క్రితం 20 లక్షలకు పైగా రైతులు ప్రారంభించిన భారీ ముట్టడిలో మన దేశ రాజధాని ఉంది. రైతు కుటుంబాలకు చెందిన యువకులు, వృద్ధులు, మహిళలతో పాటు, పిల్లలు కూడా ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలో ఆరుబయట రోడ్లపై మకాం వేశారు. కోవిడ్ మహమ్మారిని కూడా లెక్క చేయకుండా తమ వారినందరినీ వదిలేసి, కొన్ని నెలలకు సరిపడా ఆహార పదార్థాలను వెంట తీసుకొని, సుదీర్ఘ కాలంపాటు ప్రయాణం చేసి వచ్చారు.

ఢిల్లీకి పొరుగున వున్న పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు చెందిన కొన్ని వేల మంది రైతులు....తమ కష్టాలను, బాధలను ప్రజలకు తెలియజేయాలని తమ వాహనాలపై దేశ రాజధాని వైపు వచ్చినప్పుడు ఈ ఉద్యమం ప్రారంభమైంది. ఇతర రాష్ట్రాల నుంచి కూడా రైతులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో, తరువాత ఈ నిరసనలు మరింతగా వెల్లువెత్తుతున్నాయి. ఈ ఐక్యత చెదిరిపోతున్న ఛాయలు ఏ కోశానా కనిపించడం లేదు. నిరసనకారుల డిమాండ్లకు, డిసెంబర్ 8న "భారత్ బంద్"కు రైతులిచ్చిన పిలుపుకు దేశ వ్యాప్తంగా 500 పైగా రైతు సంఘాలు మద్దతు పలికాయి. ఈ పిలుపుకు కార్మిక సంఘాలు, వివిధ ప్రతిపక్ష పార్టీల నుండి కూడా పెద్ద ఎత్తున మద్దతు లభించింది.

ఒకవైపు కరోనా మహమ్మారి విస్తృతంగా వ్యాప్తి చెందుతోంది. మరో వైపు రైతులతో, భారత రాజ్యాంగం ప్రకారం వ్యవసాయానికి బాధ్యత వహించాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలతో ఎటువంటి సంప్రదింపులు జరుపకుండానే కేంద్రం మూడు కొత్త వ్యవసాయ చట్టాలను హడావుడిగా ఆమోదింపచేసుకుంది. దాంతో ఈ అత్యవసర నిరసనల వెల్లువ ప్రారంభమైంది.

పైకి చూడడానికి ఈ చట్టాలు, నిరపాయకరంగా లేదా రైతులకు లాభసాటిగా కూడా కనిపిస్తాయి. అవి వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, అమ్మకాలపై ఉన్న పరిమితులను సడలిస్తూ, నిత్యావసరాల సరుకుల చట్టం-1955 కింద నిల్వ చేసుకోడానికి ఉన్న అవరోధాలను తొలగిస్తాయి. అంతేగాక, రాతపూర్వక ఒప్పందాలపై ఆధారపడి ఒప్పంద వ్యవసాయానికి అనుమతిస్తాయి.

రైతులు ఈ కొత్త చట్టాలను చూసే దృష్టి చాలా భిన్నంగా ఉంది. ఈ 'ఆధునిక' చట్టాలు, రాజకీయంగా మంచి సంబంధాలు కలిగి ఉన్న వ్యాపార దిగ్గజాల నాయకత్వంలో, భారతదేశ వ్యవసాయంలో దోచుకుతినే కార్పొరేట్ వ్యాపారీకరణకు మార్గం సుగమం చేస్తాయని వారు భయపడుతున్నారు. రైతులను దెబ్బ తీసే వ్యవసాయ ఉత్పత్తుల లావాదేవీలు, ఒప్పంద వ్యవసాయం, ఉత్పత్తులను నిల్వ చేసే పరిమితులపై ఈ చట్టాలు సమర్థవంతంగా నియంత్రణను ఎత్తివేస్తాయని కొందరు వాదిస్తున్నారు. వీటి వల్ల తాము ఘోరంగా దెబ్బతింటామని సన్న, చిన్నకారు రైతులు భయపడుతున్నారు.

బహుశా ఇవి అనేక మంది రైతులకు అంగీకారం కాని ప్రభుత్వ యొక్క చివరి చర్యలు అయి ఉంటాయి. రైతుల జీవనోపాధికి ముప్పు వాటిల్లుతుండడం వలన వారి నిరసనలు మరింత ఉధృతం అయ్యాయి. 2014లో ప్రధాని నరేంద్ర మోడీ అధికారం లోకి రావడానికి ముందే నిజ, వ్యవసాయ ఆదాయాలు నిరంతరం క్షీణిస్తూ ఉండేవి. వాస్తవానికి, రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను (వ్యవసాయానికి అయిన మొత్తం ఖర్చుకు 50 శాతం అదనంగా కలిపి ఇవ్వడం) కల్పించడం ద్వారా ఐదేళ్ళలో వారి ఆదాయాలు రెట్టింపు చేస్తానని వాగ్దానం చేసిన తర్వాత మోడీ మొదటిసారి ఎన్నికల్లో విజయం సాధించడంలో రైతులు చాలా కీలకమైన పాత్రను పోషించారు.

కానీ ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడంలో మోడీ విఫలం అయ్యారు. అంతే కాకుండా రైతులు అంతకు ముందున్న ప్రభుత్వం కల్పించిన ధర కంటే (తమ ఉత్పత్తులకు అయ్యే ఖర్చు కంటే కూడా) తక్కువ ధరను ప్రస్తుత ప్రభుత్వంలో పొందారు. వ్యవసాయ రంగానికి మోడీ చేసిన ఇతర అనేక వాగ్దానాల డొల్లతనం కూడా బయటపడడంతో ఆయన పాలన పట్ల రైతులు విశ్వాసాన్ని కోల్పోయారు.

ఇటీవల కాలంలో, భారతదేశ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ పతనం కావడం వలన వ్యవసాయ ఉత్పత్తుల ధరలు బాగా తగ్గి పోయాయి. 2016 నవంబర్‌లో పెద్ద నోట్ల రద్దు నిర్ణయం, ఆ తరువాత అనాలోచితంగా జరిగిన జాతీయ వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) లాంటి తప్పుడు నిర్ణయాలు...అసంఘటిత రంగానికి చెందిన ఆర్థిక కార్యకలాపాలు నాశనం కావడానికి, ప్రజల జీవనోపాధికి హాని కలిగించడానికి దోహదం చేశాయి. ఉపాధిని, డిమాండ్‌ను పునరుద్ధరించడానికి ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక విధానాన్ని అనుసరించక పోవడం వలన ఆదాయాలు, వినియోగం రెండూ క్షీణించి, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు బాగా తగ్గిపోయాయి. ఆ తర్వాత కరోనా మహమ్మారి ప్రభావం వల్ల...రైతులు వ్యవసాయ ఉత్పత్తులను పెంచుకోవడం, మార్కెట్‌కు వాటిని తీసుకుని పోవడం కష్టతరంగా తయారైంది. పైగా, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు 2019లో ధరల స్థాయి కంటే తక్కువ స్థాయిలోనే వుండిపోయాయి.

ఈ కొత్త చట్టాలతో ప్రజా ఆహార సేకరణ వ్యవస్థకు మూడుతుందేమోనని రైతులు సందేహిస్తున్నారు. కొన్ని లోపాలు వున్నప్పటికీ, ఆ వ్యవస్థ రైతులకు కొన్ని ప్రాథమిక రక్షణ చర్యలను సమకూర్చుతుంది. నియంత్రించబడిన మార్కెట్ యార్డుల గుత్తాధిపత్యాన్ని నిలిపి వేసిన బీహార్ లాంటి రాష్ట్రాల్లో పంటల ధరలు ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర) కంటే బాగా తక్కువకు పడిపోయాయి.

కొత్త చట్టాల లోని ఒక చట్టం, కమీషన్ ఏజెంట్ల లాంటి 'మధ్య దళారుల' ప్రమేయం లేకుండా చేస్తుంది. కానీ రైతులు అలాంటి వారితో ఏర్పరచుకునే సంబంధాలు (కొనుగోలు చేసే సమయంలో "క్వాలిటీ కంట్రోల్" లాంటి వివిధ పద్ధతులను ఉపయోగించి వారికి చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించకుండా ఉండే ముక్కూమొహం తెలియని కార్పొరేట్ కంపెనీల ప్రతినిధుల కంటే కూడా) అవసరమైనప్పుడు కొన్ని రాయితీలను, సౌకర్యాలను పొందడానికి వీలు కల్పిస్తాయి.

పర్యావరణ అవరోధాలు, ప్రతికూల వాతావరణ మార్పుల ప్రభావం, కలుషిత నీరు, నీటి కొరత, రసాయనిక ఎరువులపై ఆధారపడి చేసే వ్యవసాయం వలన కలిగే భూసార క్షీణత గురించి రైతులు ఆందోళన చెందుతున్నారనడం లో ఏ మాత్రం సందేహం లేదు. మోడీ ప్రభుత్వ విధానాలు ఈ సమస్యలను మరింత జటిలం చేస్తాయని వారు భయపడు తున్నారు.

ఇప్పటివరకు, ప్రజాస్వామ్యయుతంగా చేస్తున్న నిరసనలను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేసింది. ప్రభుత్వం ఇప్పుడు ఆగ్రహంగా ఉన్న రైతులతో మాట్లాడాలనుకుంది. మొదట ప్రభుత్వం నిరసన కార్యక్రమాలను పట్టించుకోలేదు. తరువాత రైతులు ప్రమాదకరమైన వ్యతిరేక శక్తుల మార్గదర్శకత్వంలో తప్పుదోవ పడుతున్నారని పేర్కొంది. ఆ తర్వాత సిక్కు రైతులు 'జాతి వ్యతిరేకులు' కాబట్టి, వారు 'తీవ్రవాదులు' అని అర్థం వచ్చే విధంగా పేర్కొంటూ, శాంతియుతంగా జరుగుతున్న నిరసనలను అనాగరికంగా అణిచివేసేందుకు ప్రయత్నించింది. ప్రభుత్వానుకూల ప్రధాన ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలు గత ఆరు సంవత్సరాలుగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న వారిపై దూకుడుగా దాడి చేసినట్లే, అవి రైతుల డిమాండ్లను కూడా బలహీనపరచి, వారిని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేస్తున్నాయి.

ఈ చట్టాలను రద్దు చేయాలన్న రైతుల ప్రధాన డిమాండ్‌ను ఒప్పుకునేందుకు ప్రభుత్వం తిరస్కరిస్తోంది. ఇప్పటికే కొంతమంది నిరసనకారులు చలిలో చనిపోయారు కాబట్టి, బహిరంగ నిరసనలు నెమ్మదిగా బలహీనపడి నిరుత్సాహంగా ముగుస్తుందని ప్రభుత్వం భావిస్తున్నట్టు కనిపిస్తోంది.

కానీ చట్టాలను, హెచ్చరికలను లెక్కచేయని అహంభావమిది. భారతదేశం లోని శ్రామిక శక్తిలో సుమారు 50 శాతం వ్యవసాయం మీద ఆధారపడుతుంది. మూడింట, రెండొంతుల జనాభా (70 శాతం గ్రామీణ ప్రజలు) ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ ఆదాయాలపై ఆధారపడుతుంది. నిరసన చేస్తున్న రైతుల దృఢ నిశ్చయం, విశాల ప్రాతిపదికన వారికి లభిస్తున్న ప్రజల మద్దతు...ఈ సారి ఈ రైతు ఉద్యమం చాలా భిన్నమైనదని చెప్తున్నాయి.

# బెంగాల్‌లో బీజేపీ శంఖారావం

భారతీయ జనతాపార్టీ భావజాలానికి అనుకూల పరిస్థితులు బెంగాల్‌లో ఎప్పటి నుంచో ఉన్నాయి. హిందూ మహాసభ స్థాపించి కశ్మీర్ కోసం పోరాడిన శ్యామప్రసాద్ ముఖర్జీ, నిర్మలచంద్ర ఛటర్జీ తతరులు దేశ సమగ్రత, సమైక్యత కోసం త్యాగాలు చేశారు. 2014లో నరేంద్రమోదీ సారథ్యంలో బిజెపి కేంద్రంలో అకారంలోకి వచ్చిన తర్వాత బెంగాల్‌లో ఒక సామాజిక, రాజకీయ, సాంస్కృతిక పునరుజ్జీవనం ఊపిరి పోసుకుంది. నినినినిదేశమంతటా భారతీయ జనతాపార్టీ విస్తరించడం ఒక్క రోజులోనో, కొన్ని నెలల్లోనో జరిగే పరిణామం కాదు. భారతీయ జనసంఘ్ నుంచి భారతీయ జనతాపార్టీ రూపొందేవరకూ సంభవించిన పరిణామాలు ఒక ఎత్తు అయితే బిజెపిగా అవతరించిన తర్వాత ఒక్కో రాష్ట్రంలో విస్తరిస్తూ ఎన్నో దశలను దాటుతూ 2014లో పూర్తి మెజారిటీతో కేంద్రంలో అధికారంలోకి రావడం మరో ఎత్తు. బిజెపి జైత్రయాత్ర సాగిన తీరు భారతదేశ చరిత్రలో ఒక మహోజ్జ్వల ఘట్టం. ఇవాళ ఏ రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం కష్టమని చెప్పగగే రాజకీయ చరిత్రకారులు లేరు. కొన్ని దశాబ్దాల పాటు వామపక్షాలు రాజ్యమేలిన త్రిపురలో బిజెపి అధికారంలోకి రావడాన్ని ఎవరైనా ఊహించారా? ఈశాన్య రాష్ట్రాలు అన్నీ బిజెపి వశమవుతాయని ఎవరైనా చెప్పగగారా? అంతెందుకు పశ్చిమ బెంగాల్‌లో వామపక్షాలు తుడిచిపెట్టుకుపోతాయని, ఆ స్థానంలో బిజెపి బలం పుంజుకుని ఇవాళ ఆ రాష్ట్రాన్ని కూడా కైవశం చేసుకునే పరిస్థితులు ఏర్పడతాయని కుహనా ల ౌ క ి క ్ ఎ ా ద ు ల ం తేల్చగలిగారా?నినినినిప్రజలు బిజెపి విధానాలను ఆదరించకపోతే, నరేంద్రమోదీ నాయకత్వాన్ని ఆమోంచకపోతే, ప్రతిపక్షాల కుతంత్రాలను గుర్తించకపోతే అన్ని రాష్ట్రాల్లో కమల దళం విస్తరించగలిగే కాదు. గత శనివారం పశ్చిమబెంగాల్ లోని మిద్నపూర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటించిన సందర్భంగా మమత ప్రభుత్వంలో అత్యంత ప్రాముఖ్యత గల నేత సువేందు అధికారితో పాటు తృణమూల్, వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీకి చెంన 50 మం నేతలతో కలిసి బిజెపిలో చేరడం సాధారణ విషయం కాదు. వీరిలో 10 మంది ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. సువేందు అధికారి సాధారణ కార్యకర్త కాదు. గతంలో నంగ్రామ్‌లో వామపక్షాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్వహించి మమతా బెనర్జీ అకారంలోకి రావడానికి తోడ్పడిన వ్యక్తి. ఆయన బిజెపిలో చేరడం అనేది భవిష్యత్ మార్పులకు సంకేతం తప్ప మరేమీ కాదు.నినినినిబెంగాల్‌లో వామపక్ష ప్రభుత్వాన్ని గద్దె ంచి అందలమెక్కించిన మమతా బెనర్జీ హయాంలో కూడా అరాచక, అస్తవ్యస్త పాలనను ఎదుర్కోవాల్సి వచ్చినందువల్లే ప్రజలు బిజెపి పట్ల ఆకర్షితులవుతున్నారన్న విషయాన్ని విస్మరించరాదు. అయితే నిజానికి బిజెపి భావజాలానికి అనుకూల పరిస్థితులు బెంగాల్‌లో ఎప్పటి నుంచో ఉన్నాయి. బెంగాల్‌లో దేశ జాతీయోద్యమంలో హిందూత్వ శక్తులు పాల్గొన్న చరిత్ర ఉన్న. హిందూ మహాసభ స్థాపించి కశ్మీర్ కోసం పోరాడిన శ్యామప్రసాద్ ముఖర్జీ, నిర్మలచంద్ర ఛటర్జీ తతరులు దేశ సమగ్రత, సమైక్యత కోసం త్యాగాలు చేశారు. వారి త్యాగాల మూలంగానే తొలి సార్వత్రక ఎన్నికల్లో (1952) జనసంఘ్‌కు రెండు లోక్‌సభ సీట్లు, 9 అసెంబ్లీ సీట్లు లభించాయి. 2014లో అఖండ మెజారిటీతో నరేంద్రమోదీ సారథ్యంలో బిజెపి కేంద్రంలో అకారంలోకి వచ్చిన తర్వాత బెంగాల్‌లో ఒక సామాజిక, రాజకీయ, సాంస్కృతిక పునరుజ్జీవనం ఊపిరి పోసుకుం. అందుకే 2011లో కేవలం 4.06 శాతం ఓట్లు సాంచి ఒక్క సీటు కూడా గెలవలేకపోయిన బిజెపి 2016 అసెంబ్లీ ఎన్నికల్లో మూడు సీట్లు దక్కించుకుని ఓటు శాతాన్ని 10.16కు పెంచుకోగలిగిం. అనేక చోట్ల ద్వితీయస్థానం సాంచిం. ఆ తర్వాత 2018 పంచాయతీ ఎన్నికల్లో బిజెపి 18 శాతం ఓట్లు పెంచుకోవడంతో కమలం ఆ రాష్ట్రంలో వికసించేందుకు మెరుగైన అవకాశాలున్నాయన్న విషయం మరింత స్పష్టమయిం. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో బిజెపి పూర్తి స్థాయిలో దృష్టి సారించడంతో కాషాయదళం ధాటికి రాష్ట్రంలోని వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ చెల్లాచెదురైపోగా తృణమూల్ పునాదులు మూలాల నుంచి కలిపోయాయి. ఈ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని రీతిలో మొత్తం 42 సీట్లలో 18 సీట్లు, 40.62 శాతం ఓట్లు సాంచిన బిజెపి పవనాలు ఉత్తర బెంగాల్ నుంచి జంగల్ మహల్ వరకు ఉధృతంగా వీచాయి. నినినినిపశ్చిమ బెంగాల్‌లో 1977 నుంచి 2011 వరకు వామపక్షాలు అధికారంలో ఉన్నాయి. ఈ 34 సంవత్సరాల కాలంలో ఆ రాష్ట్రంలో పేదరికం తీవ్రంగా పెరిగిం. వ్యవసాయ అభివృ క్షీణించిం. దేశమంతా ఆర్థిక సంస్కరణలు అమలవుతున్న సమయంలో కూడా బెంగాల్ ప్రభుత్వం దిక్కుమాలిన పాత విధానాలను అనుసరించడంతో వందలా పరిశ్రమలు రాష్ట్రాన్ని వీడి ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లాయి. వైద్యం, విద్య, విద్యుత్ సౌకర్యాలు బెంగాల్‌లో ఉన్నంత దరిద్రంగా ఎక్కడా లేవు. రహదారుల విషయం మరీ అధ్వాన్నం. బిహార్‌లో ఇంతకంటే ఎక్కువ వసతులు కనిపిస్తాయి. ఈ రాష్ట్రంలో 11 శాతం కుటుంబాలు ఆకలితో మరణించాయని 2007లో నేషనల్ శాంపిల్ సర్వే నివేక పేర్కొం. వామపక్ష ప్రభుత్వ హయాంలో రాజకీయ హింసాకాండ, రాజకీయ ప్రత్యర్థులపై పోలీసు దమనకాండ విచ్చలవిడిగా సాగిం. వేలా రాజకీయ హత్యలు జరిగాయి. గత ఎన్నికల వరకు పార్టీ సాయుధ కార్యకర్తలు వీధుల్లో స్వైరవిహారం చేసేవారు. అధికారంలో ఉన్న వామపక్ష ఫ్రంట్ లోని భాగస్వామ్య పార్టీల కార్యకర్తలే ఒకర్నొకరు హత్య చేసుకున్న సందర్భాలున్నాయి. తమకు ఓటు వేయని వారికి కనీస వసతులు దక్కకుండా శిక్షించిన సంఘటనలు అక్కడ ఎన్నో. పార్టీ కార్యకర్తలకే అన్ని పదవుల్లో అవకాశం కృంచేవారు. ఇటువంటి ఘోరమైన నియంతృత్వ పరిస్థితులను భరించలేకనే ప్రజలు మమతా బెనర్జీకి పట్టం కట్టారు. నినినినిమమత పాలనలో ప్రజలు ఆశించిన విధంగా రాష్ట్రంలో మెరుగైన ఫలితాలు కనపడలేదు. పైగా రాజకీయ హింసాకాండ, అవినీతి, మైనారిటీల బుజ్జగింపు పెరిగిపోయాయి. తృణమూల్ కార్యకర్తల హింసాకాండ మూలంగా



స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేసేవారు కూడా లేకుండా పోయారు. గత తొమ్మిదేళ్లలో బెంగాల్‌లో ఎన్నో అవినీతి కుంభకోణాలు జరిగాయి. వేలకోట్ల మేరకు జరిగిన శారదా, రోజ్‌వ్యాలీ చిట్‌ఫండ్ కుంభకోణాల్లో పార్టీ ఎంపీలు కూడా సిబిఐ కేసుల్లో ఇరుక్కున్నారు. లక్షలాది మధ్యతరగతి ప్రజలు జీవితాంతం కష్టపడి తాము సంపాంచి ఆదా చేసుకున్న మొత్తాన్ని ఈ కుంభకోణాల్లో కోల్పోయారు. వామపక్ష ప్రభుత్వ విధ్వంసకర విధానాల వల్ల దెబ్బతిన్న పారిశ్రామిక వ్యవస్థను మమత సర్కార్ పునరుద్ధరించే ప్రయత్నం చేయకపోవడంతో పెద్దయెత్తున నిరుద్యోగం ఈ రాష్ట్రంలో తాండవిస్తోం.నినినినిఈ పరిస్థితుల్లో కేంద్రంతో సహకరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచుకోవాల్సిన మమతాబెనర్జీ సంఘర్షణాయుత వైఖరిని అనుసరించారు. గత ఏడా రాష్ట్రంలో జరిగిన కుంభకోణాలకు సంబంంచి సిబిఐ అకారులు పోలీసు కమిషనర్‌ను విచారించకుండా అడ్డుకున్నారు. అక్కడ గూండాగిరీ ఎంత పెరిగిందంటే, క్రొరోజుల క్రితం బిజెపి జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా పైనే ఘాతుక దాడి చేసేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాస్ విజయ వర్గీయ తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనకు సంబంంచి విచారించేందుకు కేంద్ర హోంశాఖ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపిలకు సమన్లు పంపిస్తే మమత వారిని ఢిల్లీ వెళ్లకుండా అడ్డుకున్నారు. తాజాగా ముగ్గురు ఐపీఎస్ అధికారులను కేంద్రానికి డెప్యుటేషన్‌పై వెళ్లకుండా కూడా ఆమె నిరోంచారు. నియంతృత్వ పాలన కొనసాగిస్తున్న మమత ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు సమీపిస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటనకు రెండురోజుల క్రితం వచ్చిన ప్రజాస్పందనను బట్టి అర్థమవుతున్న. మమత దారిలోనే నడుస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కూడా వదుల్చుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఇటీవల జరిగిన జిహెచ్‌ఎంసి ఫలితాలు వెల్లడించాయి. ఎవరెన్ని కుతంత్రాలు చేసినా బిజెపి జైత్రయాత్ర ఆగదు.

# మహిళ, బాలిక సాధికారత భద్రత రక్షణపై కార్యక్రమం





**నరసరావుపేట. ప్రజపాలన :** నరసరావుపేటలోని 27,28,31, వార్డ సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శుల అద్వర్యం లో నిరవహించిన మహిళ, బాలిక సాధికారత-భద్రత రక్షణలి కోసం 100 రోజుల రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో ముఖ్య అతిధి గా గుంటూరు రూరల్ దిశ పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు. రవిచంద్ర మరియు నరసరావుపేట కోర్ట్ ఏజీపీ ఎం. సుభాషిని ముఖ్య అతిదుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవిచంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం భద్రత గురించి అలోచించి దిశ యాక్ట్‌ను తిసుకొచింది. భారతదేశం ఎ రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా సచివాలయ వ్యవస్థ ను ఏర్పాటు చేసి ప్రజలు ఆఫీస్ ల చుట్టూ తిరగకుండా వారికి ఇంటి వద్దకే సేవలను అందిస్తునారు. బాల్య వివాహాలు వలన చిన్నపిల్లల్లో పరివర్తన ఉండదని, అందువలన ప్రసవ సమయంలో మరణాలు ఎక్కువ గా ఉంటాయి అని తెలియ పరిచినారు. ఆటో డ్రైవర్ల కు దూరం గా ఉండాలని తెలియజేసినారు. అన్నతమ్ములు కానీ వారిని బయట వ్యక్తులు దృష్టితో చూడాలని ఎవరిని గుడ్డిగా నమ్మకూడదు అని, సెల్ ఫోన్ వాడకం వలన పిల్లలకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలియపరిచారు. మొబైల్ ఫోన్లో లింక్ లను విషయంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు ఏమి చేస్తునారో తల్లితండ్రులు గమనించాలి ఆడపిల్లల డ్రెస్సింగ్ విధానం, వస్త్ర ధారణ గురించి తెలియపరిచారు. చివరిగా ఆడపిల్ల గాని స్కూల్ పిల్లల గాని ఎవరైనా గాని కష్టాల్లో ఉన్నప్పుడు 100 కు ఫోన్ చేయాలి లేదా దిశ యాక్ట్‌ను వాడుకోవాలి. ఆటోలలో ప్రయాణాలు చేసేటప్పుడు అభయ యాప్ ద్వారా రక్షించుకోవాలని తెలియపరిచారు. నరసరావు పేట కోర్టు ఏ జి పి సుభాషిని మేడం మాట్లాడుతూ ఆడపిల్లలు సెల్ఫ్ ప్రొటెక్షన్ తెలుసుకోవాలి చదువు మీద శ్రద్ధ వహించాలి, మగవారి మాయమాటలకు పడిపోకుడదు, పిల్లలపై తల్లిదండ్రులు కేర్ తీసుకోవాలి, ఆడవారికి ప్రాబ్లమ్స్ వచ్చినప్పుడు వెంటనే రియాక్ట్ అవ్వాలి దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి గాని మంచి మిత్రులు తెలియపరచాలి దిశ యాక్ట్ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి, ఎవరైనా సామాజిక మాధ్యమాల్లో లైంగికంగా వేధిస్తూ ఉంటే వెంటనే పోలీసులు తెలియ పరచాలి, ఆడపిల్లలు మీ అంతట మీరు కష్టాలను కొని తెచుకోవద్దు. కల్లబొల్లి మాటలు వినవద్దు, ఎవరైనా మగ వాళ్ళు నిర్మానుష్య మైన ప్రదేశం లోకి ఆహ్వానిస్తే మీరు వెళ్ళవద్దు. ఈ కార్యక్రమం లో మహిళా ఎస్సైలు సంధ్యారాణి , అనంత కృష్ణ, ఎస్ఐ శివాంజనేయులు పాల్గొని తన సందేశాన్ని వార్డ్ లోని మహిళలకు, స్టూడెంట్స్ కు తెలియపరిచారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిగా జయప్రదం చేయడానికి మహిళా ప్రొటెక్షన్ సెక్రటరిలు 27వ వార్డు అంజనా దేవి, 28 వ వార్డు శరణ్య, 31వ వార్డు కృష్ణవేణి సహాయ సహకారాలు అందిచినారు మరియు గుంటూరు జిల్లా పోలీస్ యూనియన్ ప్రెసిడెంట్ మాణిక్యాలరావు , దిశా పోలీస్ స్టేషన్ రైటర్ సుధాకర్ మరియు దిశా పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు నరసరావుపేట పురపాలక సంఘం లోని మహిళా ప్రొటెక్షన్ సెక్రటరీలు హాజరయ్యారు.

## జనహృదయనేత పేర్ని నానికి జన్మదిన శుభాకాంక్షలు

*- జోనల్ అధ్యక్షుడు యం రాజుబాబు*




**విజయవాడ, ప్రజాపాలన :** సమాచార పౌర సంబంధాలు, రవాణాశాఖా మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) జన్మదినాన్ని పురస్కరించుకుని విజయవాడ డిటిసి కార్యాలయ ప్రాంగణంలో మంగళవారంనాడు ఉద్యోగులు జన్మదిన వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా జోనల్ అధ్యక్షులు యం రాజుబాబు మాట్లాడుతూ మచ్చలేని నేత, నిగర్వి, ఉద్యోగుల పక్ష పాతి, స్నేహశీలి మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే తనదైన శైలిలో ప్రజల సమస్యలను పరిష్కరించటంతోపాటు ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో పయనిస్తూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో ప్రతిరోజు నిమగ్నమవుతున్న మంత్రి పేర్ని నాని యువప్రజాప్రతినిధులకు మార్గదర్శకంగా నిలుస్తున్నారన్నారు. ఏపియస్ ఆర్ టి సిని ప్రజారవాణా శాఖగా మార్పు చేసిన తక్షణమే ఉద్యోగ సంఘాలతో సమావేశమై ఆర్టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి 2 లక్షల మంది ప్రజారవాణా సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల గుండెల్లో ఆనందాన్ని నింపారన్నారు. వాహన మిత్ర పథకం అమలు చేయడం ద్వారా లక్షలాది మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లకు స్నేహహస్తాన్ని అందించిన మంత్రి పేర్ని నానికి వారు రుణపడి ఉంటారవడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో యం లక్ష్మణచార్యులు పబ్లిసిటీ అసిస్టెంట్, ఏ.పి. ఎన్జివో అసోసియేషన్ నగరశాఖ ఆర్గ నైజింగ్ సెక్రటరీ వి.వి. ప్రసాద్, రవాణాశాఖా ఉద్యోగుల సంఘం నేతలు కెవివి నాగమురళి, కె రామచంద్రరాజు, పి శ్రీను, బి చంద్రశేఖర్, సత్యనారాయణ, జోసెఫ్, ఉద్యోగులు ఉన్నారు.

# పివి రావుకు మాల కృష్ణాజిల్లా మహానాడు ఘన నివాళి



**అవనిగడ్డ (ప్రజాపాలన) :** మాల మహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ పివి రావు 15 వ వర్ధంతి సందర్భంగా అవనిగడ్డ మండలం పాత ఎడ్లంక గ్రామంలోని బిఆర్ అంబేద్కర్ కాలనీ వద్ద మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయ పివి రావుకి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాల మహానాడు జిల్లా ఇంచార్జ్ దోవా గోవర్ధన్.నియోజకవర్గ కార్యదర్శి బొంతు నరేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని పివి రావు చిత్ర పటానికి పూలవమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ విధానాలకు వ్యతిరేకమైన వర్గీకరణను ఆ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి దళిత వర్గాల్లో చీలిక తీసుకొచ్చిన సందర్భంలో స్వర్గీయ పివి రావు మాల మహానాడుని స్థాపించి రాష్ట్ర స్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమ కార్యాచరణ ద్వారా పెద్ద ఎత్తున నిరసన తెలియ డంతో పాటు సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందని సుధీర్ఘా విచారణ అనంతరం సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేస్తూ వర్గీకరణ ను కొట్టివేయడం జరిగిందని అందుకు ప్రతి కరంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని పదేళ్లు రాజకీయాలకు దూరం చేసిన ఘనత పివి రావు మాల మహానాడు అనుచరులదేనని అన్నారు. అదే విధంగా దేశంలో రాష్ట్రంలో రాజ్యాంగానికి బడుగు బలహీన వర్గాలకు ఏ విధమైన ఆటంకం వాటిల్లిన వాటి పక్షాన పోరాడే ఏకైక సామాజిక వర్గంగా మాలలు ముందుంటారని అన్నారు నేటికీ కొందరు వారి రాజకీయ స్వార్థం కోసం వర్గీకరణ అంశాన్ని దళితుల్లో చీలికలు తేవడానికి చూస్తున్నారని అలాంటివారు ఎవరైనా వారికి తగిన విధంగా రాజకీయ గుణపాఠం కూడా చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు కమిటీ సభ్యులు దోవారి లంకేశ్వరరావు.నాగరాజు.సుంజయ్.దోవా లక్ష్మణ్.నవీన్. నలిగి.అశోక్. వాసు. గోవర్ధన్. తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ అంబేద్కరిష్టు బుద్ధిష్ట్ సేవరత్న సిరివెళ్ళ రాఘవరావు గారిని పరామర్శించిన కృష్ణాజిల్లా మాలమహానాడు నాయకులు. బాబు దేవి మండలం అంబేద్కర్ కాలనీ చెందిన ప్రభుత్వ బుద్ధిష్ట్ సేవరత్న సిరివెళ్ల రాఘవరావును పరామర్శించిన మాల మహానాడు నేతలు. ఇటీవల ప్రమాదవశాత్తు కుడి కాలు ఫ్రాక్చర్ అయ్యిన ఆయనకు విజయవాడలోని ఒక ప్రైవేటు హాస్పిటల్లో సర్జరీ నిర్వహించడం జరిగింది చికిత్స అనంతరం మోపిదేవి బిఆర్ అంబేద్కర్ కాలనీలోని వారి నివాసం వద్ద ఆయన్ను కలిసి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా మాల మహానాడు ఇంచార్జ్ దోవా గోవర్ధన్. నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల రాజు. కార్యదర్శి బొంతు నరేష్. ఉన్నారు.

## వైఎస్సార్‌కు ఘన నివాళులు



**చీరాల (ప్రజాపాలన) :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఈనెల 25న సుమారు 27 లక్షల 60 వేల మహిళామతల్లుల పేరిట పట్టాలు ఇచ్చే కార్యక్రమంతో పాటు 15 లక్షల ఇళ్ళ నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్న సందర్భాన్ని పురస్కరించుకొని చీరాల నియోజకవర్గ వైసీపీ నాయకులు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ని స్మరించుకుంటూ చీరాల గడియార స్తంభం కూడలి వద్దనున్న వైయస్ఆర్ విగ్రహానికి మంగళవారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మోదడుగు రమేష్ బాబు,గుద్దంటి సత్యనారాయణ,సయ్యద్ ఆయుబ్,గోలి వెంకట్రావు,కర్నేటి రవి,మేడిబోయిన బలరామ రెడ్డి,కొమ్మనబోయిన నాగేశ్వరరావు,శీలం శ్యామ్,మేరిగ ఇస్సాకు, గలబా బాబు, బక్కా శివ ప్రసాద్ రెడ్డి,బక్కా శ్రీనివాస్ రెడ్డి,కదలి జగదీష్, పాపిశెట్టి సురేష్,షేక్ ఇంతియాజ్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊరికి ఉపకారులు యలమంచిలి దంపతులు

- పదేళ్లుగా ఇంటింటికి అన్నదాన క్యారేజీలు పంపిణీ....
- కరోనా విపత్తులో సైతం ఇంటింటికి క్యారేజీలు...
- దిక్కులేనివారికి వైద్యంతో పాటు దుస్తుల పంపిణి





**విజయవాడ, ప్రజాపాలన:** కరోనా సంక్షోభంలో సైతం యలమంచిలి నాగ మోహన్, లక్ష్మీ కుమారి దంపతులు ఊరికి ఉపకారం చేస్తున్నారు. దిక్కు మొక్కు లేక ఎవరు పట్టించుకోని వృద్ధులు, వికలాంగులు, అనాధలకు ఎవరూ చేయని సాయం ఈ దంపతులు చేస్తున్నారు. కరోనా వైరస్ ఎక్కడ సోకుతుందోనని ఆందోళనకు గురవుతున్న ఈ తరుణంలో ఎంతోమంది అనాధలు, వృద్ధులు, వికలాంగులకు వండి వార్చి నిత్యాన్నదాన క్యారేజీలు యలమంచిలి దంపతుల ఆధ్వర్యంలో ఇంటింటికి అందజేస్తున్నారు. ఈ పంపిణీలో నోటికి మాస్కు చేతులకు గ్లౌజులు అమర్చుకొని కరోనా నివారణ నిబంధనలను అనుసరిస్తున్నారు. వీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు స్ఫూర్తి దాయకం గా నిలిచయనడంలో అతిశయోక్తి లేదు. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం అంగలూరు శ్రీ జ్ఞాన సాయి మందిరాన్ని శ్రీ షిరిడి సాయి సేవా సంఘం ప్రధాన నిర్వాహకులు యలమంచిలి నాగ మోహన్, లక్ష్మి కుమారి దంపతులు 13 ఏళ్ల క్రితం నిర్మించారు. జ్ఞాన సాయిని దర్శించుకునేందుకు కృష్ణాజిల్లాలోనే కాక వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తున్నారు. కరోనా ప్రభావంతో భక్తుల ఆరోగ్య దృష్ట్యా ఆలయాన్ని కొన్ని నెలలు మూసివేశారు. ఆలయం మూసివేసిన ను పేదలకు అన్నదాన క్యారేజీల పంపిణీ మాత్రం ఏ మాత్రం ఆగలేదు. తిరిగి గత మూడవ తారీకు నుంచి స్వామివారు దర్శనం కల్పిస్తున్నారు.జ్ఞాన సాయి మందిర పరిధిలోని అంగలూరు షిరిడి సాయి సేవా సంఘం ప్రధాన నిర్వాహకులు నాగ మోహన్, లక్ష్మి కుమారి దంపతులు పదేళ్లుగా ఇంటింటికీ అన్నదాన క్యారేజీలు పంపిణీ చేస్తున్నారు. 66 మంది వృద్ధులు, వికలాంగులు, అనాధలకు తాము ఉన్నామని తోడుగా ఉంటూ ఈ కార్యక్రమాన్ని ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. కరోనా విపత్తు లో సైతం క్యారేజీల పంపిణీ కొన సాగించడం గమనార్హం. ఇంటి పక్కన ఉన్నవారిని ఎక్కడ పలకరిస్తే వచ్చేస్తుందోనన్న ఈ సంక్షోభ సమయం లో ప్రాణాలను సైతం పణంగా పెట్టి మానవసేవే మాధవ సేవగా పరిగణించి సేవే మార్గం గా ఇంటింటికి తిరిగి అనాధలు, వృద్ధులు, వికలాంగులను ఆదుకునేందుకు యలమంచిలి మోహన్, లక్ష్మి కుమారి దంపతులు నిర్వహించే ఈ కార్యక్రమం ఊరిలోని ఆకలితో అలమటించే పేదలకు కడుపునింపుతూ ఉపకారం చేసింది. కేవలం ఇంటింటికి అన్నదాన క్యారేజీలతోనే సరిపెట్టకుండా వారం వారం అనాధలు, వికలాంగులు, వృద్ధులు, సాయి దర్శనానికి వచ్చే వేలాది మంది భక్తులకు వైద్య పరీక్షలు చేయించడం నాగ మోహన్ దంపతుల ఔదార్యానికి తార్కాణం. అంతేగాక ప్రతి ఆరు నెలలకు ఒకసారి వికలాంగులు, వృద్ధులు, అనాధలకు దుస్తులు, దుప్పట్లు, ట్రై సైకిల్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.







## రాష్ట్ర ప్రథమ స్థానంలో కొత్త పేట హైస్కూల్ విద్యార్థులు



**వేటపాలెం (ఒంగోలు) :** దాసుభాషితం యాప్ మఱియు రాష్ట్ర విద్యా శాఖ వారి సంయుక్తంగా నిర్వహించిన, స్వర్గీయ శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం మరియు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తెలుగు పోటీ-తెలుగునాట 10వ తరగతి పిల్లలకీ ఈ నెల 13న నిర్వహించారని, ఇందులో వేటపాలెం మండలం కొత్త పేట హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం చాలా అభినందనీయమని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. ఆదివారం సాయంత్రం ఫలితాలు వెలువడిన నేపథ్యంలో కొత్త పేట హైస్కూల్ విజయం సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు.ప్రపంచవ్యాప్తంగా అందరికీ తెలుగు భాషా, సాహిత్యాలని అనేక కోణాలలో ఆవిష్కరిస్తూ, తమ “”సంగీత, సాహిత్య, కళల ‘శ్రవణ’ కథ భాండాగారం” అనబడే శ్రవణ పుస్తకాల యాప్ ద్వారా, దాసుభాషితం వారు చేస్తున్న సాహిత్య సేవ ప్రశంసనీయమని, వారి సేవలు కేవలం శ్రవణ పుస్తకాలని ప్రచారం చెయ్యడం తోటే ఆగకుండా, తెలుగు భాష మీద ఆసక్తిని పెంపొందించడానికి, దాసుభాషితం వారు పోటీలు కూడా నిర్వహించడం ముదావహం అన్నారు. పోటీలలో దాసుభాషితం వారు అవలంబిస్తున్న సాంకేతిక విధానాలు మెచ్చుకోదగ్గవన్నారు. అలా భావించే గత సంవత్సరం “దాసుభాషితం సీ.పి.బి.బహుమతి” పోటీకి ఎంతో ప్రొత్సాహాన్ని ఇచ్చిన ఎస్. పి. బాల సుబ్రమణ్యం ఇప్పుడు మన మధ్య లేరని. ఆయన గౌరవార్ధం, ఆయన ఆశయాలకి అనుగుణంగా ఈ ఏడు ఆ పోటీని ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తూ “దాసుభాషితం ఎస్.పి.బి. బహుమతి” పోటీని అదనంగా ప్రకటించారని అన్నారు దాసుభాషితం సంస్థ వారు. ఈ పోటీలకీ బహుమతి మొత్తం 50,116 రూపాయలు 10వ తరగతి పిల్లలకి అందిస్తున్నారన్నారు. దాసుభాషితం వారి “‘సీ.పి.బి.-ఎస్.పి.బి తెలుగుపోటీ’ లో తెలుగునాట 10వ తరగతి పిల్లలూ, ప్రపంచవ్యాప్తంగా, పిల్లలూ పాల్గొనగా బహుమతులు గెల్చుకున్న వారు తెలుగు భాషా, సాహిత్యాల పురోభివృద్ధికి తోడ్పడమని సూచించారు. కార్యక్రమంలో గైడ్ టీచర్ బిక్షాలు బాబు, ఎస్జీడీ ఖురేషి ,ఎన్ .నాగ వర్ధిని,పవని భాను చంద్ర మూర్తి, పాలుట్ల దేవీసుధ, సీఆర్పీ బత్తుల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మీ వాహనాల పాత బకాయిలు చెల్లించండి కోడూరు ఎస్ఐ పి రమేష్



**కోడూరు (ప్రజాపాలన) :** పెండింగ్లో ఉన్న వాహన చలానాలు కట్టిస్తున్న కోడూరు పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోడూరు ఎస్ఐ పి రమేష్ ఆధ్వర్యంలో పాత బకాయిలు ఉన్న వాహన చలానాలు కట్టించే కార్యక్రమంలో భాగంగా కోడూరు లోని ప్రధాన కూడళ్ళ వద్ద వాహనాలను పరిశీలించి పాత బకాయిలు ఏమైనా ఉన్నాయో లేదో అరె వివరాలు తెలుసుకుని పాత బకాయిలు ఉన్న వారి చేత ఆ చలానాలు కట్టించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ ఆంజనేయులు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ, వామపక్షాల నిరసన దీక్ష



**చీరాల(ఒంగోలు) (ప్రజాపాలన) :** ప్రకాశం జిల్లా చీరాల తాశిల్దార్ కార్యాలయం వద్ద ఏ.ఐ.టీ.యూ.సి.,వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో, ఢిల్లీలో ఇరవై రెండు రోజులుగా, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలంటూ, ఎముకలు కొరికే చలిలో ధర్నా చేస్తుంటే, ఏ మాత్రం దిగిరాని కేంద్ర ప్రభుత్వం తీరుని గర్హిస్తున్నాం. అదేవిధంగా అంబానీ,అదానిల కబంధహస్తాలలో వ్యవసాయరంగాన్ని పెట్టడం చాలాదారుణం అని నాయకులు మాచర్ల మోహన్‌రావు, సిద్దాబత్తుని సూర్యప్రకాశరావు, బక్కా జయరామిరెడ్డిలు దుయ్యబట్టారు. ప్రకాశం జిల్లా చీరాల తాశిల్దార్ కార్యాలయం వద్ద ఏ. ఐ. టీ. యు.సి.,వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలంటూ ఇరవై రెండు రోజులుగా ధర్నా చేస్తున్న రైతులకు మద్దతుగా నాయకులు నిరసన దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమంలో అచ్యుతుని బాబూరావు,బీరక పరమేష్,బత్తుల శామ్యూల్, వూటుకూరి వెంకటేశ్వర్లు, సిద్దాబత్తుని సూర్యప్రకాసరావు,మోహన్ కుమార్ ధర్మా, మాచర్ల మోహన్ రావు,మేడ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు శిక్షణా తరగతులు ప్రారంభం



**చీరాల(ఒంగోలు), ప్రజాపాలన :** చీరాలలోని అంబేద్కర్ భవనంలో,చీరాల, వేటపాలెం, కారంచేడు మండలాల ఆశా కార్యకర్తలకు శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఆశా కార్యకర్తలను పాత పద్ధతిలోనే కొనసాగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి.డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆశా వర్కర్లు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాలను అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను అందజేయాలని, అదేవిదంగా సచివాలయాలకు ఆశా కార్యకర్తలని, అప్పగించే విధానాన్ని మానుకోవాలని, పలు సమస్యల పై డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కల్పన, అధ్యక్షురాలు రాఘవమ్మ, ఎన్ ఝాన్సీ, కె సౌభాగ్యమ్మ , వెంకటేశ్వరమ్మ, సీఐటీయూ డివిజన్ నాయకులు యం వసంతరావు, డి నాగేశ్వరరావు, పలువురు పాల్గొన్నారు.

## పునః ప్రారంభమైన ఉచిత శిక్షణ



**చీరాల(ఒంగోలు), ప్రజాపాలన :** చీరాలసెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇం జినీరింగ్ అండ్ టెక్నాలజిలో, ఎ.పి.యస్.యస్.డి.సి సీమెన్స్ స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు, ఆధునిక వ్యవసాయ పనిముట్లు మరియు పరికరాలపై, 30 రోజుల ఉచిత శిక్షణ తిరిగి ప్రారంభమైనట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు మరియు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు.ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఆధ్వరములో, సీమెన్స్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్నందు నాబార్డు వారి సహకారముతో, మార్చి 9వ తారీఖు నుండి ఏప్రియల్ నెల 8వ తారీఖు వరకు, 30 రోజుల జరగవలసిన (అగ్రికల్చర్ మెషీన్ ఆపరేటర్ కోర్సు) కరోనా కారణముగా వాయిదా పడిన ఉచిత శిక్షణ ను , తిరిగి ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.పొగడదండ రవి కుమార్ తెలిపారు. ఈ కోర్సును డిసెంబర్ నెల 21 వతారీఖు నుండి, 2021 జనవరి 18తారీఖు వరకు కొనసాగిస్తునట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమములో పాల్గొంటున్న అభ్యర్థులు, ప్రత్యేక శ్రద్ధ వహించి శిక్షణా కార్యక్రమమును విజయవంతము చేయాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమము గ్రామీణ ప్రాంత అభ్యర్థులకు చాల ఉపయోగకరమైనదని, వారు శిక్షణ పొంది వ్యవసాయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ యస్.పి.ఒ.సి డా.యస్. ఇంద్రనీల్ తెలిపారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో యువ నేత కరణం వెంకటేష్




**చీరాల (ప్రజాపాలన) :** చీరాల పట్టణంలో జరిగిన సెమీ క్రిస్మసు వేడుకలకీ ముఖ్య అతిథిగా హాజరై ... దేవుని ప్రార్ధనలో పాల్గొని అనంతరం కేక్ కట్ చేసి వారందరి కీ ముందస్తుగా క్రిస్మసు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా వైసీపీ యువనేత కరణం వెంకటేష్....ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి, మాజీ మంత్రి పాలేటి రామారావు, అవ్వారు ముసలయ్య, దేవాంగ కార్పోరేషన్ ఛైర్మన్ సురేందర, జంజనం శ్రీనివాసరావు, గవిని శ్రీ నివాస రావు, జైసన్ బాబు వైసీపీ పార్టీ నాయకులు మరియు అధిక సంఖ్యలో పాస్టర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌కు పాలాభిషేకం





**లక్షలాది పట్టాలు ఇళ్ల పట్టాలు, నిర్మాణాలపై వైసిపి నేతల హర్షం**

**లక్షల మందికి ఇళ్ల పట్టాలు, నిర్మాణాలు ప్రపంచ చరిత్ర**

**వైయస్ఆర్ విగ్రహానికి నివాళ్ళు**

**చీరాల (ఒంగోలు) :** ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ నెల 25న లక్షలాది ఇళ్ల పట్టాలు మహిళా అమ్మ తల్లి పేరిట మహిళా అమ్మ తల్లి పేరిట తల్లుల పేరిట ఇచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్ తీసుకున్న నిర్ణయం చరిత్రలో సువ ర్ణాక్షరాలతో లిఖించబడింది ఉందని లెక్కించబడుతుంది అని వైసీపీ నాయకులు అన్నారు. ఈ నెల 25వ తేదీ చేపట్టనున్న పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన ఈ మహా యజ్ఞాన్ని అభినందిస్తూ కృతజ్ఞతగా దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డికి ఘనంగా నివాళులర్పించారు తొలుత వైఎస్‌కు పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్, ఈనెల 25న సుమారు 27 లక్షల 60 వేల మహిళామతల్లుల పేరిట పట్టాలు ఇచ్చే కార్యక్రమం, దాంతో పాటు 15 లక్షల ఇళ్ళ నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నారు. ప్రపంచ చరిత్రలో ఎక్కడ, ఎప్పుడు ఇన్ని లక్షల మందికి ఇళ్ల పట్టాలు, నిర్మాణాలు చేసిన దాఖలాలు లేవు. కావున చీరాల నియోజకవర్గ వైసీపీ నాయకులు స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని స్మరించుకుంటూ, చీరాల గడియార స్తంభం కూడలి వద్దనున్న వైయస్ఆర్ విగ్రహానికి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మొదడుగు రమేష్ బాబు,గుద్దంటి సత్యనారాయణ, సయ్యద్ ఆయుబ్,గోలి వెంకట్రావు, కర్నేటి రవి,మేడిబోయిన బలరామ రెడ్డి,కొమ్మనబోయిన నాగేశ్వరరావు, శీలం శ్యామ్,మేరిగ ఇస్సాకు,గలబా బాబు,బక్కా శివ ప్రసాద్ రెడ్డి,బక్కా శ్రీనివాస్ రెడ్డి, కదలి జగదీష్, పాపిశెట్టి సురేష్,షేక్ ఇంతియాజ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రేమ, క్షమ గుణం కలిగి ఉండటమే నిజమైన క్రిస్మస్

తాడివలస దేవరాజు

**హరీష్ పేట న్యూకాలనీ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు.**

**క్రీస్తు మార్గంలో ప్రతీ ఒక్కరూ పయనించాలి**





చీరాల(ఒంగోలు) : పేదల ఎడల జాలి, దయ, కరుణ,ప్రేమ,క్షమ గుణం కలిగి ఉండటమే నిజమైన క్రిస్మస్ అని ప్రతీ ఒక్కరూ కలిసిమెలిసి సోదర భావంతో ముందుకు సాగాలని రెవరెండ్ కొమ్మిన జోసఫ్ కెరీ అన్నారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా చీరాల పట్టణ పరిధిలోని హరీష్ పేట న్యూ కాలనీ యూత్ మరియు పాస్టర్ దాణ రాబర్ట్ ఆధ్వర్యంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు అంబరాన్ని తాకాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెయింట్ మర్ఫ్ చర్చి మెయిన్ పాస్టర్ రెవరెండ్ కొమ్మిన జోసఫ్ కెరీ,శ్రీ కామాక్షి హాస్పిటల్ ఎం.డి తాడివలస దేవరాజు, న్యూ కాలనీ పాస్టర్ దాణ రాబర్ట్లు హాజరయ్యారు. ముందుగా పాస్టర్ జోసఫ్ కెరీ, రాబర్ట్లు సంయుక్తంగా ప్రార్ధన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాస్టర్ కెరీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ప్రేమ,ఐక్యత కలిగి ఉండాలని, తోటివారి కి సాయం చేయుటవే నిజమైన క్రిస్మస్ అని,క్రీస్తు పుట్టుక సర్వలోక నికి వెలుగును ప్రసాదిం చించిందని, లోకరక్షకుని జన్మదినం వెలుగు దివెలు తెచ్చిందని తెలిపారు. శ్రీ కామాక్షి హాస్పిటల్ ఎం.డి దేవరాజు మాట్లాడుతూ ప్రేమ,జాలి, కరుణ కలిగి జీవించాలని, మనిషిలోని అసూయ తన వ్యక్తిత్వాన్ని కోల్పోయేల చేసి పతనానికి దారితీస్తుందని ,ప్రతీ ఒక్కరూ సోదర భావం కలిగి ఉండాలని తెలిపారు. చదువుతోనే మనిషికి విలువపెరుగుతుందని,తల్లిదండ్రులను గౌరవించి వారి ఎడల ప్రేమను చూపాలని, క్రీస్తు మాటలు కూడా అదే చెపుతూ ఉన్నాయని తెలిపారు. రాబోయే నూతన సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని,ప్రతీ ఒక్కరూ దేవుని మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.న్యూ కాలనీ పాస్టర్ దాణ రాబర్ట్ మాట్లాడుతూ, తోటివారి ఎడల ప్రేమ కలిగి ఆపదలో ఉన్నవారికి సహాయ సహకారాన్ని అందించాలని సూచించారు. అనంతరం క్రిస్మస్ కేకును కత్తిరించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు వేసిన క్రీస్తు పుట్టుక నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు.న్యూ కాలనీ వాసులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో డేటా విజయ్ కువార్, చెరుకూరి సత్యనారాయణ(సత్యం),డీజే నాని, నారి, కువార్, లక్కీ,అభిషేక్(సన్నీ)., దినకర్, చింటూ, సంఘ సభ్యులు రంతవమ్మ, చంద్ర, రత్న కుమారి,మంజుల,రూతు,ఎస్తేరు, పేతురు, న్యూ కాలనీ యూత్ సభ్యులు, సంఘస్తులు,చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్ స్టార్టప్ లకు పెరిగిన డిమాండ్

**ముంబై, డిసెంబర్ 22, (ప్రజాపాలన) :** ఇండియన్ ఎడ్‌టెక్ స్టార్టప్‌లకు ఈ ఏడాది మస్తు గా డబ్బు లోస్తున్నాయి. కరోనా లాక్‌డౌన్‌తో ఎక్కడికక్కడ స్కూల్స్ మూతపడటంతో ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ తప్పనిసరైంది. దీంతో విద్యార్థులకు సాయం చేసేందుకు ఎడ్‌టెక్ స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయి.ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయింపులు ఎడ్యుకేషన్ సెక్టార్‌కు పెరుగుతున్నాయి. 2018?19లో 11.3 బిలియన్ డాలర్ల బడ్జెట్ కేటాయింపులను పొందితే.. 2020?21లో 13.2 బిలియన్ డాలర్లను పొందింది. లాక్‌డౌన్‌తో ఎడ్‌టెక్ ప్రొడక్ట్‌లకు డిమాండ్ పెరిగింది. పెరుగుతోన్న డిమాండ్ మేరకు ఎడ్‌టెక్ ప్లేయర్స్ కొత్త బిజినెస్ మోడల్స్‌ను ఆఫర్ చేస్తున్నాయిఎడ్‌టెక్ స్టార్టప్‌లకు విద్యార్థులు, టీచర్ల నుంచి వస్తోన్న డిమాండ్‌తో ఇన్వెస్టర్లు సైతం ఈ స్టార్టప్‌లలో పెట్టుబడుల వర్షం కురిపించారు. 2020లో ఇండియన్ ఎడ్‌టెక్ స్టార్టప్‌లు 2.2 బిలియన్ డాలర్లు అంటే రూ.16,332 కోట్ల మేర ఇన్వెస్ట్‌మెంట్లను సంపాదించుకున్నట్టు వెల్లడైంది. 2019లో వీటి ఇన్వెస్ట్‌మెంట్లు కేవలం 553 మిలియన్ డాలర్లు(రూ.4,068 కోట్లు)గానే ఉన్నాయి. కరోనా తర్వాత ఈ సెగ్మెంట్‌పై ఇన్వెస్టర్లకు కాన్ఫిడెన్స్ పెరిగిందని, దీంతో పెట్టుబడుల ప్రవాహం కొనసా గిందని ఐవీసీఏ?పీజీఏ ల్యాబ్స్ గురువారం పేర్కొంది. 'ది గ్రేట్ అన్?లాక్‌డౌన్: ఇండియన్ ఎడ్‌టెక్' పేరుతో రిపోర్ట్ తయారు చేసింది. గత ఐదేళ్లలో (2016–20) ఇండియన్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ కంపెనీలు కేవలం 4 బిలియన్ డాలర్లను సేకరించాయి. వీటిలో ఎక్కువ క్యాపిటల్ బైజూస్, అన్అకాడమీ, వేదాంతాలకు వచ్చింది. గత ఐదేళ్లలో పొందిన సగం క్యాపిటల్‌ను ఒక్క ఏడాదిలోనే ఎడ్‌టెక్ స్టార్టప్‌లు పొందాయి. 2020లో 92 కంపెనీలు ఫండింగ్ పొందాయని, వాటిలో 66 కంపెనీలు సీడ్ ఫండింగ్ పొందినట్టు ఇండియన్ ప్రైవేట్ ఈక్విటీ అండ్ వెంచర్ క్యాపిటల్ అసోసియేషన్ (ఐవీసీఏ), పీజీఏ ల్యాబ్స్ తెలిపింది. 'ఇండియన్ ఎడ్‌టెక్ స్టార్టప్‌లు 2020లో 2.22 బిలియన్ డాలర్లను పొందాయి. కే?12, టెస్ట్ ప్రిపరేషన్ కంపెనీలకు ఎక్కువగా 1.98 బిలియన్ డాలర్ల వరకు ఫండింగ్ వచ్చింది. ఆ తర్వాత కం టి న్యూడ్ లెర్నింగ్ 142 మిలియన్ డాలర్లను, హయ్యర్ ఎడ్యుకేషన్ 84 మిలియన్ డాలర్లను, ప్రీ?కే 12 మిలియన్ డాలర్లను, బీ2బీ ఎడ్‌టెక్ కంపెనీలు 7 మిలియన్ డాలర్లను పొందాయి' అని ఐవీసీఏ?పీజీఏ ల్యాబ్స్ తెలిపింది.ఐదేళ్ల లెక్కలను తీసుకుంటే బైజూస్ ఎక్కువ క్యాపిట ల్‌ను పొందింది. ఈ కంపెనీ ఐదేళ్లలో 2.32 బిలియన్ డాలర్లను పొందినట్టు రిపోర్ట్ తెలిపింది. తాజాగా ఈ కంపెనీ వాల్యుయేషన్ 12 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఆ తర్వాత అన్అకాడమీ 354 మిలియన్ డాలర్లు సేకరించి వాల్యుయేషన్ 2 బిలియన్ డాలర్ల కు పెంచుకుంది. ఇండియాలో ఎడ్యుకేషన్ మార్కెట్ 2020లో 117 బిలియన్ డాలర్లుగా అంటే రూ.8,60,661 కోట్లుగా ఉంటుందని, ఆన్‌లైన్ లెర్నర్స్ 36 కోట్ల మంది ఉంటారని తాజా రిపోర్ట్ అంచనావేసింది. వీరిలో స్కూల్ ఎడ్యుకేషన్‌పై 49 బిలియన్ డాలర్లను, సప్లిమెంటరీ ఎడ్యుకేషన్ (ప్రైవేట్ కోచింగ్, టెస్ట్ ప్రిపరేషన్)పై 42 బిలియన్ డాలర్లను వెచ్చిస్తున్నారని పేర్కొంది. ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ మార్కెట్ 2025 నాటికి రెండింతలు పెరిగి 225 బిలియన్ డాలర్లకు రూ.16,55,118 కోట్లకు చేరుకుంటుందని పేర్కొంటోంది. 2020?25 ఆర్థిక సంవత్సరాల్లో వార్షికంగా 14 శాతం చొప్పున ఈ మార్కెట్ పెరుగుతుందని రిపోర్ట్ తెలిపింది.ఇండియాలో ఎడ్‌టెక్ సెక్టార్ క్లియర్ విన్నర్ అని, ఛాంపియన్ ఇదేనని ఐవీసీఏ ప్రెసిడెంట్ రజత్ టాండన్ పేర్కొన్నారు. లెర్నర్స్ అవసరాల్లో మార్పులు రావడంతో.. ఎడ్యుకేషన్, ఎడ్‌టెక్ సెక్టార్ రూపురేఖలు కూడా మారిపోయాయని ప్రాక్సిస్ గ్లోబల్ అలయెన్స్ ప్రాక్టీస్ లీడర్ మధుర్ సింఘాల్ చెప్పారు. స్కూల్స్, కాలే జీల్లో చెప్పేదాని కంటే ఎక్కువగా ప్రొఫెషనల్ కోర్సుల గురించి విద్యార్థులు తెలుసుకోవాలను కోవడం, స్వయంగా ప్రిపేర్ కావాలనుకోవడం వంటివి ఎడ్‌టెక్ సెక్టార్ పెరిగేందుకు దోహదం చేస్తున్నాయి. ఈ సెక్టార్‌లో ఇనొవేషన్స్‌కు ప్రోత్సాహం ఇస్తున్నాయి. వచ్చే పదేళ్లలో ఇండియాలో ఎడ్‌టెక్ యూనికార్న్‌లు కూడా వస్తాయని పీజీఏ ల్యాబ్స్ వైస్ ప్రెసిడెంట్ వైభమ్ థామ్రాకర్ అన్నారు. ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ డిజిటైజ్ కావడం, లెర్నింగ్ ఎకో సిస్టమ్‌లో మార్పులు, ఎంప్లాయిబిలిటీ, ప్రొఫెషనల్ కెరీర్ గ్రోత్, స్టూడెంట్ లైఫ్ సైకిల్ సర్వీసులు వంటివి ఎడ్‌టెక్‌లు యూనికార్న్‌లుగా మారేందుకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు.

# దుర్భేధ్యంగా మారుతున్న సరిహద్దులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22, (ప్రజాపాలన) :** సరిహద్దులను శత్రు దుర్భేధ్యంగా తీర్చి దిద్దేందుకు భారత్ గట్టి చర్యలు తీసుకుంటోంది. చైనా, పాకిస్థాన్ ల నుంచి ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో అప్రమత్తమవుతోంది. అడుగడుగునా భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతోంది. శత్రువును నిలువరించేందుకు, సరిహద్దు దాటేందుకు అవకాశం ఇవ్వకుండా అన్నివిధాలా ముందుకు సాగుతోంది. దాయాది దేశమైన పాకిస్థాన్ తో నిత్యం సమస్యే. నియంత్రణ రేఖ (ఎల్ ఓ సీ– లైన్ ఆఫ్ కంట్రోల్) వద్ద అది రోజూ కాల్పులకు దిగుతుంటోంది. వాస్తవాధీన రేఖ (ఎల్ ఏ సీ– లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్) వద్ద చైనా తరచూ చొరబాట్లకు పాల్పడుతుంటోంది. ఈ రెండు దేశాల ఆట కట్టించేందుకు భారత్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేపట్టింది.శత్రువులను నిలువరించే చర్యల్లో భాగంగా సరిహద్దుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రక్షణ మంత్రిత్వ శాఖ దీటుగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో నిర్మించిన 44 వంతెనలను ఇటీవల రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ ప్రారంభించారు. వంతెనల్లో అత్యధికంగా లద్దాఖ్ లో పది నిర్మించారు. ఇది కీలకమైనది. అటు చైనా, ఇటు పాకిస్థాన్ లకు సమీపంలో ఉంటుంది. ఇక్కడ వేసవిలోనూ ఎముకలు కొరికే చలి ఉంటుంది. మాములు రోజుల్లో పరిస్థితి చెప్పనక్కర్లేదు. మంచు వల్ల విమానాలు, హెలికాప్టర్లు కూడా ప్రయాణించ లేని పరిస్థితి ఉంటుంది. ఈ నేపథ్యంలో వంతెనల నిర్మాణం ఎంతో ఉపయోగకరమని సైనిక నిపుణులు చెబుతున్నారు.చైనాతో సరిహద్దు గల ఈశాన్య భారతంలో చిట్టచివరి రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్, కీలక సరిహద్దు రాష్ట్రమైన జమ్ము–కశ్మీర్,పంజాబ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ ల్లో ఈ వంతెనలను నిర్మించారు. సరిహద్దు రహదారుల సంస్థ (బీ ఆర్ వో– బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్) వీటిని నిర్మించింది. వీటిల్లో అరుణాచల్, కాశ్మీర్, సరిహద్దులు అత్యంత కీలకమైనవి. చైనా, పాకిస్థాన్ తో కలిపి భారత్ దాదాపు ఏడువేల కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటోంది. చైనాతో 3,410 కిలోమీటర్ల సరిహద్దుంది. పాకిస్థాన్ తో కూడా దాదాపు అంతే ఉంది.వంతెనల నిర్మాణం వల్ల సరిహద్దులకు సైన్యాన్ని, ఆయుధాలను, ఇతర వాహనాలను చేరవేయడం సులభమవుతుంది. ఇప్పటివరకు సరైన మౌలిక సదుపాయాలు లేనందున సైనికులు, ఆయుధాలు, వాహనాల తరలింపు సమస్యాత్మకంగా ఉండేది. చుట్టూ తిరిగి వెళ్లాల్సి వచ్చేది. ఫలితంగా గంటల కొద్దీ సమయం వధా అయ్యేది. అదే సమయంలో ఖర్చు కూడా తడిసి మోపెడయ్యేది. విమానాల్లో సైనికులను తరలించాల్సి వచ్చేది. విమానాల ద్వారా భారీయెత్తున సైనికుల తరలింపు కష్టం. సకాలంలో సరిహద్దులకు చేరుకోవడం కష్టమయ్యేది. తాజాగా వంతెనల నిర్మాణం వల్ల ఈ సమస్య తప్పిందని బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీ ఆర్ వో) డైరెక్టర్ జనరల్ హర్పాల్ సింగ్ వెల్లడించారు.వాస్తవాధీన రేఖ సమీపంలో దౌలత్ బేగ్ ఓల్డీ వద్ద చిన్నపాటి విమానాశ్రయాన్ని కూడా నిర్మించారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ సంస్థ నిర్మించిన ఈ వంతెనల వల్ల కేవలం సైన్యానికే కాదు, ఈ ప్రాంతంలోని సాధారణ ప్రజలకు కూడా సౌకర్యం కలుగుతుంది. వారి రాకపోకలకు ఇబ్బందులు తప్పుతాయి. వంతెనల నిర్మాణంతోనే సరిపెట్టకుండా ఇతర సౌకర్యాలు కల్పించేందుకు రక్షణ శాఖ చర్యలు తీసుకుంటోంది. అరుణాచల్ ప్రదేశ్ లోని 'నెచిపు' ప్రాంతం వద్ద సొరంగ నిర్మాణానికి రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ శంకుస్థాపన చేశారు. 450 మీటర్ల పొడవుతో రెండు లైన్లతో దీనిని నిర్మిస్తున్నారు. అత్యవసర సమయాల్లో ఇది సైన్యానికి ఉపయోగపడుతోంది. చైనా సరిహద్దుల్లోని సిక్కిం రాష్ట్రంలోనూ ప్రత్యమ్నాయ మార్గాన్ని రాజనాథ్ ప్రారంభించారు. సిక్కిం రాజధాని గ్యాంగటాక్–నాథులా మార్గమిది. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో మెరుగైన రహదారులను నిర్మిస్తున్నారు. ఇందుకోసం రూ.21,040 కోట్లను కేంద్రం ఖర్చు చేస్తోంది. ఈ పనులు మూడోవంతు పూర్తయ్యాయి. వచ్చే ఏడాది వేసవి నాటికి మిగిలిన పనులను పూర్తి చేయాలన్నది లక్ష్యం. ఇవి పూర్తయితే భారత్ సరిహద్దులు శత్రు దుర్భేధ్యంగా తయారవుతాయనడంలో సందేహం లేదు.

# నిమ్మగడ్డకు చెక్...



**విజయవాడ, డిసెంబర్ 22, (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు ఏమాత్రం కన్పించడం లేదు. ఇందుకు ప్రభుత్వం సహకరించకపోవడమే ప్రధాన కారణం. మరోవైపు రాష్ట్ర ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ మాత్రం ఫిబ్రవరిలో ఎన్నికలు జరపాల్సిందేనని భీష్మించుకు కూర్చున్నారు. జనవరిలోగా ఓటర్ల జాబితా సవరణను కూడా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని నిమ్మగడ్డ రమేష్ కుమార్ కోరారు. అయితే ప్రభుత్వం మాత్రం ఇందుకు సిద్ధంగా లేదు. ఇందుకు కరోనా వైరస్ కారణంగా ప్రభుత్వం చూపుతుంది. మరోవైపు హైకోర్టు కూడా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి అభ్యంతరాలేంటని ప్రశ్నిస్తుంది. తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తికావస్తోంది. అక్కడ స్థానికసంస్థల ఎన్నికల తర్వాత కూడా కరోనా వైరస్ పెద్దగా విజృంభించలేదు. కేసుల సంఖ్య పెరగలేదు. దీనిని నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఉదాహరణగా చూపుతున్నారు. ఏ రాష్ట్రంలో లేని ఇబ్బందులు ఇక్కడ ఎందుకని ఆయన తరచూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. అయితే తాజాగా మరో వార్త ప్రభుత్వానికి అనుకూలంగా మారింది. జనవరి పదిహేను నుంచి మార్చి పదిహేను వరకూ కరోనా వైరస్ సెకండ్ వేవ్ ఉంటుందని వైద్య నిపుణులు చెప్పారు. చలి తీవ్రత పెరిగే కొద్దీ కరోనా తీవ్రత పెరుగుతుందని చెబుతున్నారు. ఈ మేరకు ఏపీ వైద్య ఆరోగ్య శాఖ చేసిన ప్రకటన ప్రభుత్వ వాదనకు అనుకూలంగా మారింది. అనేక దేశాలు, భారత్ లోని ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో కరోనా వైరస్ సెకండ్ వేవ్ ను ఈ సందర్భంగా వైద్య నిపుణులు ఉదహరిస్తున్నారు. అంటే ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిపితే సెకండ్ వేవ్ దృష్ట్యా కరోనా తీవ్రత మరింత పెరుగుతుందన్న ప్రభుత్వ వాదనకు ఇప్పుడు బలం చేకూరినట్లయింది. ఇప్పటికీ ఏపీలో రోజుకు సగటున 600 కేసులు నమోదవుతున్నాయి. ఇప్పుడు హైకోర్టు తీర్పు చెప్పినా వైద్య నిపుణుల అభిప్రాయంతో ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయి. మార్చి వరకూ ఎన్నికలు జరగకపోతే నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆశలు నెరవేరనట్లే. మరి తాజాగా వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరికలతో నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఏం చేస్తారో చూడాలి.

# సత్ఫలితాలు ఇస్తున్న శిశు సంరక్షణా కేంద్రాలు



**విశాఖపట్టణం, డిసెంబర్ 22, (ప్రజాపాలన) :** విశాఖ ఏజెన్సీలో శిశు మరణాలు నివారణ, అనారోగ్యంతో పుట్టిన పిల్లలను సంరక్షించే ఉద్దేశం ముంచంగిపుట్టు మండలంలో ఏర్పాటు చేసిన మినీ నవజాత శిశుసంరక్షణ కేంద్రం (ఎస్ఎన్సియు) సత్ఫలితాలిస్తోంది. ఇక్కడ అత్యాధునిక వైద్య పరికరాలు, అవసరం మేరకు సిబ్బందితో కార్పొరేట్ తరహా వైద్య చికిత్సలు ఉచితంగా అందిస్తున్నారు. ఇప్పటి వరకు ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతంలో 600 పైబడి శిశువులకు వైద్య సేవలు అందించారు. పుట్టుకతోనే అనేక రకాల అనారోగ్య సమస్యలతో బాధపడే శిశువులకు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా మెరుగైన చికిత్సను అందించి, శిశు మరణాల రేటు తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో 21 మినీ నవజాత శిశు సంరక్షణ కేంద్రాలను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటిలో మూడు కేంద్రాలు విశాఖ ఏజెన్సీలోకాగా, అందులో ఒకటి ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రాంతమైన ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ ఎస్ఎన్సియు సరిహద్దు ప్రాంతంలోని పసికందుల ప్రాణాలను కాపాడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎస్ఎన్సియు అందుబాటులో రాకముందు అత్యవసర సమయంలో 55 కిలో మీటర్ల దూరంలో ఉన్న పాడేరు ఏరియా ఆసుపత్రికిగాని, మరీ విషమ పరిస్థితి అయితే 150 కిలోమీటర్ల మేర దూరంలో ఉన్న విశాఖ కెజిహెచ్కుగాని తీసుకెళ్లి వైద్యం చేయించాల్సిన పరిస్థితి ఉండేది. దీంతో వెళ్లే సమయాల్లో శిశువుల ఆరోగ్య పరిస్థితి విషమించి మార్గ మధ్యలోనే ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు గతంలో అనేకం ఉండేవి. కాని ముంచంగిపుట్టులో ఎస్ఎన్సియు ఏర్పాటు చేసినప్పటి నుంచి శిశువులకు సత్వరమే మెరుగైన చికిత్సలు అందిస్తున్నారు. దీంతో పాడేరు, విశాఖ ఆసుపత్రులకు వెళ్లాల్సిన శ్రమ తగ్గిందని గిరిజనులు అంటున్నారు. ఈ సంరక్షణ కేంద్రంలో పుట్టిన పిల్లల సంరక్షణకు సంబంధించి 5 అత్యాధునిక బేబీ వార్మర్లు, ఫోటోథెరఫీ యూనిట్, సెక్షన్ ఆపరేటర్స్, ఆక్సిజన్ సదుపాయం, అత్యవసర, ప్రత్యేక వైద్య విభాగానికి సంబంధించి ఒక గది అందుబాటులో ఉన్నాయి. వైద్యాధికారి ఒకరు, ఐదుగురు స్టాఫ్ నర్సులు, ముగ్గురు సహాయక వైద్య సిబ్బంది ఉన్నారు. పుట్టిన రోజు నుంచి మూడు నెలల వరకు చిన్నారులకు కార్పొరేట్ ఆసుపత్రుల తరహాలో వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నారు. తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు, నెలలు నిండకుండా పుట్టిన పిల్లలకు, ఉమ్మ నీళ్లు మింగిన పిల్లలకు, ఫిట్స్, పచ్చకామెర్లు, ఊపిరితిత్తుల సమస్య ఉన్న పిల్ల లకు వైద్య సేవలు అందిస్తారు. కేంద్రం ద్వారా ఇప్పటి వరకు విషమ పరిస్థితుల్లో ఉన్న సుమారు 645 మంది శిశువుల ప్రాణాలు కాపాడారు.

# కోన రఘుపతికి ఇంటి సెగ...



**గుంటూరు, డిసెంబర్ 22, (ప్రజాపాలన) :** గుంటూరు జిల్లా బాపట్ల నియోజకవర్గంలో రాజకీయాలు అనూహ్యంగా మారుతున్నాయి. వైసీపీ శ్రేణుల్లో నిరాశ, నిస్పృహలు కనిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతిని ఎవరూ పట్టించుకోవడం లేదు. బాపట్లలో పొలిటికల్ సీన్ ఎందుకు ఇలా మారిపోయింది ? అనే విషయాలు ఆసక్తిగా మారాయి. మాజీ స్పీకర్, మాజీ గవర్నర్ కోన ప్రభాకర్ రాజకీయ వారసుడు అయిన కోన రఘుపతి బాపట్లలో వైసీపీ నుంచి రెండుసార్లు వరుసగా గెలుస్తున్నారు. గత ఎన్నికల తర్వాత బ్రాహ్మణ సామాజిక వర్గం కోటాలో ఆయన మంత్రి పదవి ఆశించినా జగన్ డిప్యూటీ స్పీకర్ పదవిని అప్పగించారు. ఆయన సౌమ్యుడు, వివాద రహితుడు, దూకుడు రాజకీయాలకు దూరం. వివాదాలకు మరింత దూరం. ఇదే.. కొన్నాళ్లుగా ఆయనకు ప్లస్ అయింది. ఈ క్రమంలోనే నియోజకవర్గంలో పెద్దగా అభివృద్ధి జరగకపోయినా.. ప్రజలు కోన రఘుపతి వెంటే ఉన్నారు. 2014లో విజయం సాధించిన రఘుపతి.. అప్పట్లో పార్టీ ప్రతిపక్షంలో ఉండడంతో తాను ఏమీ చేయలేకపోయానంటూ.. 2019 ఎన్నికల సమయంలో ప్రచారం చేసుకున్నారు. ఇది కొంత వరకు సహేతుకమైన విషయం కావడం, మరోవైపు టీడీపీ నుంచి పోటీ చేసిన నాయకుడు ప్రజలకు దూరంగా ఉండడం, అంతో ఇంతో కోన రఘుపతి స్థానికంగా ఉండడంతో ప్రజలు ఆయన చెప్పింది విన్నారు. ఓట్లు వేశారు. మరి ఇప్పుడు అధికార పార్టీలో ఉన్నారు. డిప్యూటీ స్పీకర్ అయ్యారు. ఈ క్రమంలో నైనా నియోజకవర్గాన్ని పట్టించుకోవాలి కదా ? అంటే.. ఆయన ఎక్కడా పట్టించుకోవడం లేదు. తనవద్దకు వచ్చేవారిని ఊరడింపు వాక్యాలు చెబుతున్నారే తప్ప సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం లేదు. పైగా.. గతంలో మాదిరి కోన రఘుపతి ప్రజల మధ్యకు రావడమూ లేదు. తాను రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నానని (నిజానికి కాదు. స్పీకర్ మాత్రమే రాజ్యాంగ బద్ధం) చెబుతున్నారు. దీంతో ప్రజలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు కూడా విసిగిపోతున్నారనేది వాస్తవం. నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గం రాజకీయంగా ఆధిపత్యం చెలాయిస్తూ ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇక్కడ నుంచి వరుసగా రెండుసార్లూ కూడా మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి నాన్ లోకల్ అయినా విజయం సాధించారు. ఈ వర్గం ఓట్లే 35 వేల వరకు ఉన్నాయి. వీరంతా గత ఎన్నికలకు ముందే రెడ్లకే వైసీపీ సీటు ఇవ్వాలని.. పార్టీ తమదే అంటూ నానా హడావిడి చేసినా జగన్ చివరకు సిట్టింగ్గా ఉన్న కోన రఘుపతికే సీటు ఇచ్చారు. అయితే దూకుడు లేకపోవడం, రెండుసార్లు గెలిచినా నియోజకవర్గ అభివృద్ధిపై ప్లానింగ్ లేకపోవడం కోన రఘుపతికి మైనస్ అయ్యాయి. ఇదిలావుంటే.. టీడీపీలో మారిన పరిణామాలకు ప్రజలు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం టీడీపీ ఇంచార్జ్గా ఉన్న వేగేశ్న నరేంద్ర వర్మ ప్రజా సమస్యలపై కాకితో కబురుపెట్టినా స్పందిస్తున్నారు. తానే స్వయంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికీ వెళ్తున్నారు. గత ఏడాది ఎన్నికల సమయంలోనే ఆయన తనకు టికెట్ ఇవ్వకపోయినా.. పాదయాత్రగా తిరిగారు. ఇప్పుడు ఎలానూ ఇంచార్జ్గా ఉన్నారు కనుక.. ప్రజలకు మరింత చేరువ అవుతున్నారు. దీంతో ఎవరు తమకు ఏపని కావాలన్నా.. నరేంద్రవర్మ వైపు చూస్తున్నారు. ఇక, వేగేశ్న తన అనుచరుల బలాన్ని పెంచుకున్నారు. గ్రామ గ్రామాన, మండలాల పరిధిలోనూ అనుచరులను పెట్టి.. తన ఫోన్ నెంబరును ప్రజలకు చేరువ చేశారు. ఆర్థికంగా బలంగా ఉన్న నరేంద్ర వర్మ పార్టీలతో సంబంధం లేకుండా సొంత నిధులతో ప్రజలకు చేరువ అవుతున్నారు. విచిత్రం ఏంటంటే రెడ్డి వర్గంలో కూడా కొందరు నరేంద్ర వర్మకు పరోక్షంగా సహకరిస్తోన్న పరిస్థితి బాపట్లలో ఉంది. రెడ్లలో కొందరిని కోన రఘుపతి పక్కన పెడితే మరి కొందరు పైన పార్టీ మాది.. మా సీఎం ఉన్నాడు అని లెక్క చేయట్లేదు. ఈ పరిణామాలు.. డిప్యూటీ స్పీకర్‌లో దడపుట్టిస్తున్నాయి. మరి ఇప్పటికి అయినా ఆయన పరిస్థితి చక్కదిద్దుకుంటాడా ? లేదా ? అన్నది చూడాలి.

# కళ తప్పిన వ్యాపారాలు

**విజయవాడ, డిసెంబర్ 22, (ప్రజాపాలన) :** రాజధాని గ్రామాల్లో కిటకిటలాడిన గ్రామాల్లో టీ స్టాళ్లు, ఇతర దుకాణాలు అంతే స్థాయిలో కిటకిటలాడేవి. మందడం, వెలగపూడి, తుళ్లూరు, రాయపూడి జంక్షన్లలో పెద్దఎత్తున టీస్టాళ్లు వెలిశాయి. వేలమంది రాకపోకలతో ఇవి కూడా కిటకిటలాడాయి. టీ స్టాల్ యజమానికి రోజుకు రూ.1000 నుండి రూ.1500 వరకూ ఆదాయం వచ్చేది. కొన్ని రోజుల్లో అయితే రూ. 3000 వరకూ సంపాదించేవారు. తుళ్లూరులో నిర్మాణ పనులు సాగుతున్న సమయంలో చెరువుకట్టమీద ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్థానికంగా ఉండే మహిళ టీస్టాల్ ఏర్పాటు చేసుకుంది. నిర్మాణ పనివాళ్ల రద్దీ ఉండటంతో ఖర్చులుపోను రోజుకు రూ.1000 వరకూ ఆదాయం వచ్చేది. అప్పట్లో టీస్టాల్ అంటే అతి పెద్ద ఆదాయ వనరుగా మారింది. అంత ఎక్కువమంది రాకపోకలు ఉండేవి. దీంతో ప్రతి గ్రామంలోనూ కనీసం పదికి తక్కువ గాకుండా టీస్టాళ్లు వెలిశాయి. ఇవి కాకుండా పొలాల్లోనూ, చెట్ల కింద టీ కొట్లు పెట్టారు. ఇలా రాజధాని పరిధిలో గత నాలుగేళ్లలో కనీసం 200 తక్కువగాకుండా టీస్టాళ్లు కొత్తగా ఏర్పాటయ్యాయి. అంతే సంఖ్యలో టిఫిన్ సెంటర్లూ ఏర్పాటు చేశారు. మందడంలో రెస్టారెంట్లూ ఫ్యాషన్గా మారాయి. ఏటా ఏదో ఒకరూపం లో వేలమంది ఉపాధి పొందారు. లక్షలాది రూపాయల లావాదేవీలు సాగేవి. ఆదాయాలూ గణనీయంగా నే ఉండేవి. ప్రస్తుతం టీస్టాళ్లన్నీ మూతపడ్డాయి. రాజధాని రాక ముందు ఉన్న టీస్టాళ్లే యథాతథంగా ఉన్నాయి. కొత్తవన్నీ ఎత్తేశారు. అప్పట్లో ఆదాయం వస్తుందనే ఉద్దేశంతో స్థానికంగా కొంతమంది ఇళ్లనూ కొనుగోలు చేశారు. వాటికి చేసిన అప్పులు ఇప్పటికీ తీర్చలేక నానా అవస్థలూ పడుతున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటే మిటి, సోడా బళ్లు, చెరకురసం స్టాళ్లు, ఐస్క్రీం పార్లర్లు ఇలా ప్రతి గ్రామంలోనూ పదుల సంఖ్యలో స్టాళ్లు వెలిశాయి. అవన్నీ ఇప్పుడు కనిపించడం లేదు. పని కోసం వచ్చిన వారందరూ వెళ్లిపోవడంతో ఎక్కడికక్కడ భోజన హోటళ్లు మూతపడ్డాయి. టీస్టాళ్లు ఎత్తేశారు, సోడా బళ్లు కనిపించడం లేదు. కొంతమందయితే అద్దెలకు మూడు, నాలుగేళ్లకు అగ్రిమెంట్లు కూడా రాసుకున్నారు. దీంతో షాపు నడవక పోయినా అద్దెలు కట్టాల్సి వస్తోంది. అగ్రిమెంటు రద్దు చేసుకునేందుకు యజమాని అంగీకరించడం లేదు. మందడంలో ఇలాంటి సమస్య ఎదురయితే గ్రామ పెద్దలంతా కూర్చుని సెటిల్ చేయాల్సి వచ్చింది. దీంతో రాజస్థాన్ నుండి వచ్చిన వ్యాపారి బతుకు జీవుడా అనుకుంటూ అక్కడ నుండి విజయవాడ వెళ్లిపోయారు. వన్‌టౌన్లో టీ అమ్ముకుంటున్నాడు.



# వైసీపీలోకి చేరేందుకు ప్రయత్నాలు

**ఒంగోలు, డిసెంబర్ 22, (ప్రజాపాలన) :** ఎమ్మెల్యేలుగా గెలిచారు. ప్రజలు తమపై అభిమానం చూపారు. కానీ ప్రజలు ఎన్నుకున్న పార్టీని కాదని వేరే పార్టీలోకి జంప్ చేశారు. ఇప్పుడు ఫలితం అనుభవిస్తున్నారు. ఇది వైసీపీ నుంచి టీడీపీలోకి జంప్ అయిన నేతల పరిస్థితి. 2014 ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిన తర్వాత చంద్రబాబు ఆపరేషన్ ఆకర్ష్ కు 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలు జంప్ అయిన సంగతి తెలిసిందే. వారిలో 2019 ఎన్నికల్లో కొందరికి మాత్రమే చంద్రబాబు టిక్కెట్లు ఇచ్చారు. వారిలో అద్దంకి నియోజకవర్గం నుంచి ఒక్క గొట్టిపాటి రవికుమార్ మాత్రమే ఎన్నికయ్యారు. అద్దంకి పరిస్థితి భిన్నంగా ఉంటుంది. ఇక్కడ పార్టీలకన్నా వ్యక్తిగత ప్రాబల్యమే ఎక్కువగా ఉండటంతో గొట్టిపాటి విజయం సాధ్యమయింది. మిగిలిన చోట్ల అందరూ ఓటమి పాలయ్యారు.

ఇప్పుడు వైసీపీ నుంచి వచ్చిన వారికి టీడీపీలో పెద్దగా ప్రయారిటీ కూడా లేదు. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ వస్తుందన్న ఆశ కూడా లేదు. దీంతో వారంతా తిరిగి వైసీపీ గూటికి చేరుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే కొందరు ఆ ప్రయత్నాలు ఉన్నారు. ప్రకాశం జిల్లాకు చెందిన పాలపర్తి డేవిడ్ రాజు వైసీపీలో చేరారు. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి వైసీపీలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే మిగిలిన వారు కూడా వైసీపీలోకి వచ్చేందుకు సీనియర్ నేతలతో సంప్రదింపులు జరపుతున్నారు. వైసీపీ ఇప్పుడిప్పుడే వీరికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం లేదు. ఎన్నికలకు ముందు మాత్రమే వీరిని పార్టీలో చేర్చుకునే అవకాశాలున్నాయంటున్నారు. ఇప్పటికే నియోజకవర్గాల్లో విభేదాలు ఎక్కువగా ఉండటంతో వీరి చేరికకు జగన్ అంగీకరించడం లేదని తెలుస్తోంది.

ఎన్నికలకు ముందు చేర్చుకుందామని చెప్పినట్లు తెలిసింది. అయితే వీరు ఎన్నికలకు ముందు వైసీపీలో చేరినా వారికి టిక్కెట్ మాత్రం ఇవ్వరట. ఆ కండిషన్ తోనే చేరాలంటున్నారు. దీంతో దాదాపు పదేళ్ల పాటు వీరు ఒక జంప్ తో రాజకీయ భవిష?యత్ ను కోల్పోయినట్లయింది. మరి వీరి ఫ్యూచర్ తర్వాతైనా బాగుంటుందో ? లేదో? చూడాలి

# బేరమంటున్న గండికోట వాసులు

**కడప, డిసెంబర్ 22, (ప్రజాపాలన) :** గండికోట నిర్వాసితులకు రేకులషెడ్లే ఆవాసాలుగా మారుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నెలల తరబడి గండికోట నిర్వాసితుల చేసిన అభ్యర్థనల్ని బేఖాతర్ చేసి రోజుకు 0.5 టిఎంసిల చొప్పున 24.5 టిఎంసిలను నిల్వ చేయాలని నిర్ణయం తీసుకోవడం నిర్వాసితుల పాలిటశాపంగా మారింది. గండికోట రెండవ విడత నిర్వాసిత గ్రామాలైన కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు, చామలూరు, యర్రగుడి గ్రామాల్లోనికి గండికోట బ్యాక్‌వాటర్ క్రమేణా చేరుకుంటోంది. రెండ్రోజుల కింద తాళ్లప్రొద్దుటూరు గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపేయడంతో నిర్వాసితులు ఉన్నఫళంగా ఇళ్లను ఖాళీ చేయాల్సిన తప్పని పరిస్థితి ఏర్పడింది. తాళ్లప్రొద్దుటూరులోని సుమారు 2,869 కుటుంబాలన్నీ సమీప గ్రామాలు, పట్టణాల్లోని బంధువుల, మిత్రుల ఇళ్లు, అద్దె ఇళ్ల కోసం పరుగులు తీస్తుండడం కన్నీటిని సుడులు తిప్పుతోంది.

సమీప గ్రామాలు, పట్టణాల్లో అద్దె ఇళ్లు ఎక్కడా దొరికే దాఖలాలు కనిపించడం లేదు. కొండాపురం మండల కేంద్రానికి విద్యుత్ సరఫరా నిలిపేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రోజుకు 0.5 టిఎంసిల చొప్పున నిల్వలను పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వారం రోజుల వ్యవధిలో కొండాపురం రైల్వేస్టేషన్ దిగువ ప్రాంతమంతటినీ గండికోట బ్యాక్ వాటర్ ముంచేసే అవకాశాలు ఉన్నాయి. చామలూరు, యర్రగుడి గ్రామాలదీ. ప్రభుత్వం ఉన్నఫళంగా రోజుకు 0.5 టిఎంసిల నీటి నిల్వలను పెంచుతూ తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో తాము ఎక్కడికి పోవాలో, యాడ ఉండాలో తెలియడం లేదనే ఆవేదన వ్యక్తమవుతోంది. ఏ దిక్కూ దివాణంలేని నిరుపేదలు, పేదలు నాలుగు రేకులు కొనుగోలు చేసుకుని నిర్వాసిత కాలనీల్లో షెడ్లు వేసుకుని ఆవాసాలు ఉంటున్న హృదయ విదారక దృశ్యం గుండెల్ని పిండేస్తోంది. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న త్యాగధనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని నిరాశా నిస్పృహ లతో కూడిన ఆవేదనల్ని వ్యక్తం చేస్తుండడం గమనార్హం. రోజు రోజుకు 0.5 టిఎంసి చొప్పున పెరుగుతున్న నీటితో నిర్వాసిత గ్రామాల్లోని ఇళ్లలోకి బ్యాక్‌వాటర్ చేరుతుండడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఇళ్లలోని తమ సామాన్లను గొడ్డూగోదాల్ని మినీలారీల్లో వేసుకుని తరలిస్తూ చెట్టుకొకరు పుట్టకొకరు పరుగులు తీస్తున్నారు. ప్రభుత్వం గండికోట నిర్వాసిత గ్రామాలు నెలల తరబడి చేస్తున్న నిరసనలు, ఆందోళనల్ని ఆవేదనల్ని పెడచెవిన పెట్టి ఉన్నఫలముగా నీటి నిల్వలను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

నిర్వాసిత గ్రామాల్లోని అన్ని కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేయకుండా పెద్దఎత్తున నీళ్లను నిల్వ చేయాలని నిర్ణయం తీసుకోవడం పట్ల విమర్శల వర్షం కురుస్తోంది. గండికోట రెండవ దశ కింద కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు, చామలూరు, యర్రగుడి గ్రామాలు ముంపునకు గురవుతున్న విషయం తెలిసిందే. వీటికి కేటాయించిన కాలనీల్లో ఇళ్ల పునాధుల్లోకి ఊట నీళ్లు చేరుతుండడం ఆందోళన కలిగిస్తోంది. తాళ్లప్రొద్దుటూరు గ్రామంలో 2869 పిడిఎఫ్‌లు ఉన్న విషయం తెలిసిందే. వీటిలో పిడిఎఫ్‌లు, పిఐఎఫ్‌లు, ఓటిఎస్‌లు కేటగిరీలను పరిశీలన అనంతరం ఆర్అండ్ఆర్ కింద 1104 ప్లాట్లను సిద్ధం చేసిన విషయం తెలిసిందే. వీరికి కేటాయించిన నిర్వాసిత కాలనీల ఇళ్ల నిర్మాణ పునాధుల్లోకి ఊట చేరుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

గండికోట నీటి నిల్వలు కిలోమీటరు దూరంలో ఉండడం తోనే పునాధుల్లోకి ఊట నీళ్లు చేరుతుండడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం 21 టిఎంసిల నీటి నిల్వలు కిలోమీటరు దూరంలో ఉన్నప్పుడే ఇలా ఉంటే, 24.5 టిఎంసిలను నిల్వ చేస్తే నిర్వాసిత కాలనీలు సైతం ముంపునకు గురవుతాయోమోననే భయాందోళన వ్యక్తమవుతోంది.

# సినిమా స్పాట్

## ఈ టాలీవుడ్ హీరో మరో భారీ మూవీని ఓకే చేశాడా..??

టాలీవుడ్ టాల్ హీరో దగ్గుబాటి రానా.. హీరోగా ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఒక్కో సినిమాను కంప్లీట్ చేస్తూ విడుదలకు సిద్ధం చేస్తున్నాడు. అయితే రానా హీరోగా తెరకెక్కిన పాన్ఇండియా చిత్రం "అరణ్య". ప్రభు సాలొమోన్ దర్శకత్వంలో త్రిభాషా చిత్రంగా రూపొందిన ఈ సినిమా తెలుగు తమిళ హిందీ బాషలలో ఒకేసారి విడుదల కానుంది. 2021 సంక్రాంతి బరి లో విడుదల కానున్నట్లు తెలిసిందే. అదేగాక విరాటపర్వం సినిమా కూడా తుదిదశకు చేరుకున్నట్లు తెలుస్తుంది. ఇటీవల విడుదల



చేసిన విరాటపర్వం పోస్టర్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక ఇదివరకే బాహుబలి తో దేశవ్యాప్తంగా ఫేమ్ తెచ్చుకున్న రానా.. హౌస్ ఫుల్-4 సినిమాతో బాలీవుడ్ లో మరోసారి తన సత్తా చాటే ప్రయత్నం చేసాడు. ఆ విషయం పక్కన పెడితే.. ప్రస్తుతం రానా గుత్తుచప్పుడు కాకుండా మరో భారీ పాన్ ఇండియా సినిమాకి ఓకే చెప్పాడని ఇండస్ట్రీ వర్గాలలో చర్చలు నడుస్తున్నాయి. మరి ఆ ప్రాజెక్ట్ ఏంటి..? అనుకుంటుండగా డైరెక్టర్ గుణశేఖర్ దర్శకత్వంలో 'హిరణ్య కశిప'నే అయ్యుంటుంది అని అంతా భావిస్తున్నారు. అసలు రానా ఏదైనా కొత్త ప్రాజెక్ట్ ఓకే చేశాడా.. లేక ఇవన్నీ వదంతులేనా అనేది తెలియాలంటే కొంతకాలం వెయిట్ చేయక తప్పదు. ఇక ఇటీవలే పవన్ కళ్యాణ్ తో కలిసి 'అయ్యప్పన్ కోషియం' రీమేక్ లో నటిస్తున్నట్లు క్లారిటీ ఇచ్చిన సంగతి విదితమే. షూటింగ్ ప్రారంభం కానున్న ఆ సినిమాపై ప్రేక్షకులలో అంచనాలు భారీగానే ఏర్పడ్డాయి. చూడాలి మరి ఎలాంటి ప్రాజెక్ట్స్ తో అలరిస్తాడో..!

## డార్లింగ్ లైనప్‌లో మరో పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఉందా..?



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తూ ఫ్యాన్స్ ని ఖుషీ చేస్తున్నాడు. 'బాహుబలి' సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారిపోయిన ప్రభాస్.. రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో 'రాధే శ్యామ్' సినిమా చేస్తున్నాడు. యూవీ క్రియేషన్స్ మరియు గోపీకృష్ణా మూవీస్ కలసి నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ సినిమా సెట్స్ పై ఉండగానే నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ఓ భారీ ప్రాజెక్ట్ ప్రకటించాడు ప్రభాస్. కాకపోతే ఈ సినిమా స్టార్ట్ అవడానికి ఇంకాస్త సమయం పట్టనుంది. ఇక బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ తో 'ఆదిపురుష్' అనే మరో పాన్ ఇండియా ప్రాజెక్ట్ అనౌన్స్ చేసి షాక్ ఇచ్చాడు. ఇది ప్రభాస్ నటిస్తున్న డైరెక్ట్ బాలీవుడ్ సినిమా కావడం విశేషం. ఇవి ఎప్పుడు పూర్తి చేస్తాడో అని అందరూ ఆలోచిస్తుంటే మరో పాన్ ఇండియా ప్రాజెక్ట్ ప్రకటించి ఫ్యాన్స్ ని ఉక్కిరిబిక్కిరి చేశాడు. 'కేజీఎఫ్' దర్శకుడు ప్రశాంత్ నీల్ తో 'సలార్' అనే మూవీ ప్రకటించాడు. ఇదిలావుండగా 'డార్లింగ్' ప్రభాస్ లైనప్ లో మరో పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఉందని తెలుస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో ప్రభాస్ ఓ సినిమాకి కమిట్ అయ్యాడని తెలుస్తోంది. నిజానికి మైత్రీ నిర్మాతలు ఎప్పుడో ప్రభాస్‌తో సినిమా ఉంటుందని వెల్లడించారు. కానీ అదే సమయంలో వేరే కథలు నచ్చడంతో వాటికి డేట్స్ ఇస్తూ వచ్చాడు ప్రభాస్. అయితే ప్రస్తుతం సైన్ చేసిన ప్రాజెక్ట్స్ కంప్లీట్ చేసిన తర్వాత కచ్చితంగా మైత్రీ మూవీస్ బ్యానర్ లో సినిమా చేస్తానని ప్రభాస్ వారికి హామీ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.

దీని కోసం పాన్ ఇండియా స్థాయికి తగ్గట్టు స్టోరీ మరియు డైరెక్టర్ ని సెట్ చేయమని సూచించాడట. వీలైనంత వరకు బాలీవుడ్ డైరెక్టర్ ని చూడమని ప్రభాస్ నిర్మాతలని అడుగుతున్నాడట. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే ప్రభాస్ లైనప్ లో మరో పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేరనుంది.

## కెరీర్ పరంగా సామ్ స్లో అయినట్లే కదా..!



'ఏమాయ చేసావే' సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైన సమంత.. గత కొన్నేళ్లుగా సినిమాలలో నటిస్తూ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. దక్షిణాది స్టార్ హీరోల సరసన నటించిన సామ్ స్టార్ హీరోయిన్ గా దూసుకుపోయింది. ఇక తన ఫస్ట్ హీరో నాగ చైతన్యను ప్రేమ వివాహం చేసుకుని అక్కినేని కోడలిగా మారింది సమంత. పెళ్ళైన తర్వాత కూడా నటనను కొనసాగిస్తూ ఒకవైపు వైవాహిక జీవితాన్ని మరోవైపు సినీ జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ వచ్చింది. పెళ్లి అనేది హీరోయిన్ల కెరీర్ కు అడ్డంకి కాదని నిరూపించింది. సినిమాలతోనే కాకుండా 'ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్ ద్వారా వెబ్ వరల్డ్ లో కూడా అడుగుపెట్టింది. అంతేకాకుండా హోస్ట్ గా . అయితే ఈ మధ్య సినీ కెరీర్ పరంగా సమంత కాస్త స్లో అయినట్లు అనిపిస్తోంది. సమంత గతేడాది 'ఓ బేబీ' 'మజిలీ' వంటి సినిమాల్లో నటించింది. ఈ ఏడాది ఆరంభంలో 'జాను' తో పలకరించిన సామ్.. ఇప్పటివరకు మరో తెలుగు సినిమా ప్రకటించలేదు. కాకపోతే తమిళ్ లో మాత్రం విగ్నేష్ శివన్ దర్శకత్వంలో రూపొందే ఓ చిత్రంలో విజయ్ సేతుపతి - నయనతారలతో కలిసి నటించనుంది. వాస్తవానికి సమంత కంటే సీనయర్ హీరోయిన్లు జూనియర్ హీరోయిన్లు కూడా ఇప్పుడు పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. కానీ సమంత ఆహా యాప్ లో వచ్చే 'సామ్ జామ్' టాక్ షో లో మాత్రమే కనిపిస్తోంది. దీంతో సమంత కెరీర్ నెమ్మదించనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇదిలావుండగా సమంత యాక్ట్ చేసిన 'ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్ రిలీజ్ కి రెడీ అయింది. వచ్చే జనవరిలో ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ మొదలవచ్చని సమాచారం.

## సన్నీలియోన్ ఇండియా వచ్చింది.. పని మొదలు పెట్టింది



బోల్డ్ బ్యూటీ సన్నీలియోన్ ఫ్యాన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆమె చిత్రాల కోసం కళ్ల కాయలు కాసేలా ఎదురు చూస్తుంటారు. బాలీవుడ్ లో తనదైన గుర్తింపు దక్కించుకున్న ఈ హాట్ బ్యూటీ.. కరోనా నేపథ్యంలో ఇన్నాళ్లూ అమెరికాలో ఉంది. ఈ మధ్యనే మళ్లీ ఇండియాకు మకాం మార్చిన అమ్మడు.. తన పనుల్లో బిజీ అయిపోయింది. సన్నీ చివరి సారిగా 'మోతీ చూర్ - చక్నా చూర్' సినిమాలో ఓ అతిథి పాత్రలో కనిపించింది. ఇది 2019లో విడుదలైంది. ఆ తర్వాత ఫ్యామిలీతో అమెరికాలోని లాస్ ఏంజెల్స్ కు వెళ్లిపోయింది. అనంతరం ఇండియాలో లాక్ డౌన్ ప్రారంభం.. సినిమా షూటింగ్ లు ఆగిపోవడంతో అక్కడే ఉండిపోయింది. ఈ మధ్యనే తిరిగి వచ్చింది. ప్రస్తుతం సినిమాలు ఎండార్స్మెంట్లతో బిజీగా మారిపోయింది. కాగా.. తాజాగా ఓ వెబ్ సిరీస్ కు సైన్ చేసింది ఈ భామ. 'అనామిక' పేరుతో తెరకెక్కుతున్న ఈ సిరీస్ లో నటించబోతోంది. మొత్తం పది ఎపిసోడ్లుగా ఉండే ఈ వెబ్ సిరీస్ ను ముంబైలో చిత్రీకరించనున్నారు. మొదటి షెడ్యూల్ డిసెంబర్ నాటికి పూర్తవుతుందని సమాచారం. ఈ 'అనామిక' వెబ్ సిరీస్ కు విక్రమ్ భట్ దర్శకత్వం వహిస్తున్నారు. టైటిల్ రోల్ పోషిస్తున్న సన్నీ లియోన్.. ఈ ప్రాజెక్ట్ కోసం ప్రత్యేకంగా మార్షల్ ఆర్ట్స్లో శిక్షణ పొందింది. ఈ సినిమాలో గన్స్ కూడా యూజ్ చేస్తుందట సన్నీ. విక్రమ్ భట్ కృష్ణ భట్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఎంఎక్స్ ప్లేయర్లో స్ట్రీమింగ్ చేయనున్నారు.

## వైరల్ అవుతున్న ఇస్మార్ట్ భామ ప్రమోషన్ పిక్..!




'నన్ను దోచుకుందువటే' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెట్టిన వన్నెల దొరసాని నభా నటేష్. చూడగానే ఆకట్టుకునే అందం ఈ కన్నడ ముద్దుగుమ్మ సొంతం. తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో.. అంతే క్యూట్ నటనతో అలరిస్తోంది. నభా తన ఫస్ట్ సినిమాతోనే కుర్ర హృదయాలను కొల్లగొట్టి తెలుగు స్టార్ హీరోల దృష్టిని తన వైపు తిప్పుకుంది. బేసిగ్గా నభా కన్నడ ఇండస్ట్రీ నుండి వచ్చినా తెలుగులో ఇప్పుడిప్పుడే వరుస ఆఫర్స్ దక్కించుకుంటూ.. వరుస సినిమాలతో ఇక్కడే సెటిల్ అవ్వాలనే ప్రయత్నం చేస్తోంది. గతేడాది డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ రూపొందించిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమా లో తెలంగాణ యాసలో మాట్లాడి యువతను పరేషాన్ చేసింది. 'ఇస్మార్ట్ శంకర్'లో అమ్మడి నటనతో పాటు అందాలు కూడా హైలైట్ అయ్యాయని చెప్పాలి. అమ్మడి దేర్ చూసి స్టార్ హీరోలు సైతం వారి సినిమాలలో అవకాశాలు ఇస్తున్నారు. అయితే ఈ ఏడాది మాస్ రాజా రవితేజతో కలిసి డిస్కోరాజా సినిమాలో మెరిసింది. కానీ ఆ సినిమా బోల్తా కొట్టడంతో కాస్త జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం సాయిధరమ్ తేజ్ సరసన నటించిన 'సోలో బ్రతుకే సో బెటర్' విడుదలకు రెడీ అయింది. ఇక సోషల్ మీడియా వేదికగా హీరోహీరోయిన్లు తమ సినిమాను వివిధ రకాలుగా ప్రమోట్ చేసుకుంటున్నారు. ఈ నెల 25న క్రిస్మస్ కానుకగా సోలో బ్రతుకే సో బెటర్ థియేటర్లలో విడుదల కాబోతుంది. అందుకే తాజాగా ఈ భామ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో.. ఇంకా విడుదలకు మూడు రోజులే టైం ఉంది. అందరూ టికెట్స్ బుక్ చేసుకున్నారా లేదా..? అంటూ ఎక్సయిట్మెంట్ తో ఒక పోస్ట్ పెట్టింది. ఆ పోస్టులో నభాతో పాటు హీరో సాయిధరమ్ తేజ్ కూడా ఉన్నాడు. ప్రస్తుతం ఆ పోస్ట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇక ఇదేగాక అమ్మడు బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా అల్లుడు అదుర్స్ అనే సినిమాలో కూడా నటిస్తుంది.

## 6ప్యాక్ క్లబ్.. నిఖిల్‌తోనే పోటీనా అమ్మడూ?



అవును .. 6 ప్యాక్ క్లబ్ లో యువహీరోల గురించి ఇంతకుముందే ప్రస్తావించాం. లేటెస్టుగా యువహీరో నిఖిల్ కూడా 6 ప్యాక్ క్లబ్ లో చేరాడు. హీరోల ప్యాకింగులు రొటీనే కానీ.. హీరోయిన్లు 6 ప్యాక్ లతో అదరగొట్టేయడం అన్నది లేటెస్ట్ ట్రెండ్. హాలీవుడ్ లోనే ఇది సాధ్యం అనుకుంటే పొరపాటే. ఇప్పుడు బాలీవుడ్ టాలీవుడ్ లోనూ ఇది సాధ్యమే. ఉత్తరాది భామలు దిశా పటానీ.. సోఫీ చౌందరి.. మలైకా అరోరా లు ఎప్పుడో 6 ప్యాక్ క్లబ్ లో చేరారు. నిరంతరం యోగా జిమ్ తో ఈ భామలు ఆ లెవల్ ని అందుకున్నారు. వీరంతా దక్షిణాది భామల్ని ప్రభావితం చేస్తున్నారు. నేటి తరం అంతా జిమ్మాయనమహః అంటూ ఎలక్ట్రానిక్ జిమ్ లకు అంకితమైపోతున్నారంటే అర్థం చేసుకోవాలి. ఇప్పుడు సాహో లేడీ విలన్ మందిర భేడీ కూడా అదే క్లబ్ లో చేరారు. ఈ భామ పర్ఫెక్ట్ ఫిట్ టోన్డ్ బాడీతో మతులు చెడగొడుతున్న తీరు సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇద్దరు బిడ్డలకు తల్లిగా మందిర అభిమానులకు సుపరిచితం. అయినా విలన్ గా క్యారెక్టర్ ఆర్టిస్టుగా టీవీ హోస్ట్ గా తీరిక లేకుండా కెరీర్ జర్నీ సాగిస్తున్న ఈ బ్యూటీ ఇప్పుడు 6ప్యాక్ తో మెరుపులు మెరిపించేస్తోంది. ఇదిగో ఇలా బికినీ బీచ్ లో గోల్డ్ బికినీలో ప్రత్యక్షమై ఎలా కండలు ప్రదర్శిస్తోందో చూశారుగా.. పర్ఫెక్ట్ టోన్డ్ ఆయిలీ స్కిన్ తో ప్యాకింగులతో కనిపిస్తోంది బాడీ. ఇలా ప్రిపేరవ్వడం అంటే ఆషామాషీ కాదు. నిరంతరం జిమ్ లో గంటల తరబడి కసరత్తులు చేయాలి. ఇందులో మందిర ఏమాత్రం తగ్గదని అర్థమవుతోంది. నిజానికి నిఖిల్ లాంటి యువహీరోల కంటే జిమ్మింగ్ లో చాలా సీనియర్ మందిర అని ఈ పర్ఫెక్ట్ ఫిట్ బాడీ చూశాక అంగీకరించాల్సిందే.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com